# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 19, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతీ మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.2లక్షలు..

16లో..

2 లో..



## పేదల కన్నీరు తుడిచేందుకే

# భూ భారతి చట్టం..

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ధరణి స్థానంలో భూ భారతి ని తీసుకువచ్చి ప్రజల్లో దాని అవగాహన కొరకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు చేపట్టింది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని భూ భారతి పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభానికి వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు..







భూ భారతి పైలట్ ప్రాజెక్టుకు వెంకటాపూర్ మండలం ఎంపిక.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

భూ భారతి పైలట్ ప్రాజెక్టు మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క చేతుల మీదుగా ప్రారంభం.

భూ భారతి చట్టంతో రైతులకు న్యాయమన్న మంత్రి కొండా సురేఖ.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్న మంత్రి సీతక్క.

ఇది పేదల ప్రభుత్వమన్న ఎంపీ పోరిక. బలరాం నాయక్..



5లో..

## సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు

# బాధ్యతగా తీసుకోవాలి..

### హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్

ప్రభాతవార్త సుబేదారి:

సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూఏ వివాదమైనా, ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తి సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు.

## మళ్లీ మొదటికొచ్చిన

# పాతముగ్ధుంపురం విలీనం కథ




16లో..

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

ఎంకి చావు సుబ్బికి వచ్చిన చందంలాగా నాడు హడావుడిగా చేసిన తీర్మాణంలో రెవిన్యూ గ్రామంలో ఉన్న పుణ్యాన మండలంలో ఉండి చెన్నారావుపేటను ఆనుకొని ఉన్న పాతముగ్ధుంపురం రెంటికి చెడ్డ రేవడి లాగా అటు నర్సంపేట ఇటు చెన్నారావుపేట మండలాల్లో కొనసాగుతుండగా ఆ గ్రామాల ప్రజానీకం పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. రాజకీయ నేతల స్వార్ధ్యానికి తోడు గ్రామ నాయకుల్లో లోపించిన సమన్వయం మూలంగా పాతముగ్ధుంపురం విలీనం కథ మళ్లి మొదటికి వచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. 1750 జనాభ, 1100 ఓటర్లు, 8 వార్డులతో ఏర్పడిన పాతముగ్ధుంపురం చెన్నారావుపేట గ్రామాన్నే ఆనుకొని ఉంటుంది. నాడు నాయకుల స్వార్థ్యం మూలంగా 2016లో హడావుడి తీర్మాణాలతో..

అలావచ్చి ఇలా వెళ్లిన రెవిన్యూ శాఖ

ముగ్ధంపురం నుండి గురిజాలకు మారిన ఎంపిటిసి స్థానం

కొన్ని శాఖలు చెన్నారావుపేట, మరికొన్ని శాఖలు నర్సంపేట

సుమారు తొమ్మిదేండ్లుగా కొనసాగుతున్న హైడ్రామా

ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

సమన్వయ లోపంతో కొనసాగుతున్న అనిశ్చితి

# పేదల కన్నీరు తుడిచేందుకే భూ భారతి చట్టం...







**మొదటిపేజీ తరువాయి**

భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సిసిఎల్‌ఏ రెవిన్యూ బుద్ధ ప్రకాష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు.

**భూ భారతి చట్టం.. పేదలకు చుట్టం..**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**

పేదల కన్నీటిని తీర్చేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి అన్నారు. ఎన్నికలకు ముందు ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యంగా పనిచేస్తామని,ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రైతులకు సేవలు అందిస్తామని,అధికారులే రైతుల వద్దకు వచ్చి వారి భూ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. గతంలో 2020ధరణి చట్టాన్ని తీసుకువస్తే మేం దానిని బంగాళాఖాతంలోకి విసిరేసి సామాన్య ప్రజల కోసం 2025భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చామని, 2020 ధరణి చట్టంలో సాదాబైనమ అనే అంశాన్ని గత ప్రభుత్వం తొలగించిందని, గతంలో రైతులు సాదాబైనామ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 24 వేల దరఖాస్తులలో సక్రమంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, ఈ చట్టం ద్వారా భూమిపై ఎవరైతే కాస్తులో ఉంటారో వారికే పాస్ బుక్ ఇవ్వడం జరుగుతుందని,గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు.

**భూ భారతి చట్టంతో రైతులకు న్యాయం..**

**మంత్రి కొండా సురేఖ...**

భూ భారతి చట్టంతో రైతులందరికీ న్యాయం జరుగుతుందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులందరికీ తల్లి లాంటి భూభారతి చట్టాన్ని ఏర్పాటు చేశారని, స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అవినీతి రహితంగా కొనసాగించాలని సూచించారు. తప్పులు చేసే అధికారులపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.**

**మంత్రి సీతక్క..**

రైతుల సమస్యలను పరిష్కరించడానికి భూ భారతి చట్టమని, పేదల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, తల్లి బిడ్డకు ఎలాంటి సంబంధం ఉంటుందో అదే తరహాలో భూమికి రైతుకు సంబంధం ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు.గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతులు ఆత్మహత్యలకు కారకులు అయ్యారని, నేడు రైతుల భూ సమస్యను పరిష్కరించడానికి సీఎం రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని, కాస్తులో ఉన్న నిజమైన రైతులకు భూమి హక్కు పత్రాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదన్నారు.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రైతులు పండించిన సన్నబడ్లకు రూ.500 బోనస్ ఇవ్వడమే కాకుండా పండించిన సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసి బియ్యం రూపంలో తిరిగి ప్రజలకే ఉచితంగా అందిస్తున్నదని,ధరణి పేరుతో గత పాలకులు రైతులను దగా చేశారని, అధికారులను బెదిరించి గత ప్రభుత్వ నాయకులు అక్రమంగా వందల ఎకరాల భూములు వారి పేరు మీద నమోదు చేసుకొని కోట్లాది రూపాయల రైతుబంధు దిగమింగారని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

**భూ భారతి తో రాష్ట్రమంతటా పండగ...**

**ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు...**

భూభారతి చట్టంతో రాష్ట్రమంతటా పండగ వాతావరణం మొదలైందని ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు అన్నారు. ఈ చట్టంపై అవగాహన కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్ లు స్వయంగా ప్రతి రైతుతో మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుతూ రైతుల భూ సమస్యలను తెలుసుకుంటున్నారని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఏ భూమి పై కాస్తులో ఉన్నారో, వారి ఆధీనంలో ఉన్న భూమిపై హక్కు ఎలా కల్పించాలో ఈ చట్టం వివరంగా ఉందని స్పష్టం చేశారు.

**ఇది పేదల ప్రభుత్వం...**

**ఎంపీ పోరిక.బలరాం నాయక్..**

రాష్ట్రంలోని రైతుల కళ్ళలో ఆనందం నింపాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని మహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు వాగ్దానంలో అన్నింటిని అమలు చేస్తున్నామని, ఇచ్చిన వాగ్దానాలు కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని, ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో నిరుపేదలు కడుపునిండా తిండి తింటున్నారని హర్షం వ్యక్తం చేశారు.

**ధరణి పేరుతో గత ప్రభుత్వం దగా...**

**గండ్ర.సత్యనారాయణ,**

**ఎమ్మెల్యే భూపాలపల్లి నియోజకవర్గం.**

గత ప్రభుత్వ పాలకులు ధరణి పేరుతో రైతులను దగా చేశారని, గత పది సంవత్సరాలుగా రైతులకు భూములపై హక్కులను కల్పించడంలో విఫలమయ్యారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఎన్ ఆర్ నాగరాజు అన్నారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న వీఆర్వోలను అన్యాయంగా తొలగించి ఆవేదనకు గురి చేశారని, దున్నేవాడికే భూమి హక్కులు ఇవ్వాలని ఉద్దేశంతో భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. తీసుకువచ్చిన నూతన చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**భూ భారతి చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం..**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

నూతన చట్టంలో 14 రకాల వెసులుబాటు పొందుపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను స్థానిక రెవెన్యూ, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ చట్టంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భూమి సర్వే నెంబర్, సరిహద్దులు, పూర్తి వివరాలు ఏర్పాటు చేసి ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, భూధార్ నెంబర్ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. ఈ చట్టంతో ప్రతి సమస్యకు పరిష్కారం చేయడానికి అధికారాలు చట్టబద్ధంగా స్థానిక తహసిల్దార్,ఆర్డీవో,జిల్లా కలెక్టర్ అధికారులకు ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో శ్రద్ధగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎవరూ కూడా మధ్యవర్తులతో దళారులతో మోసపోవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరి రామకృష్ణ రావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణతో పాటు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సాంస్కృతిక కళాకారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**పరకాల ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)**

పరకాల పట్టణంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా అనేకమంది చేస్తున్న ఉపవాస దీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు. ఈ సందర్భంగా పాస్టర్ బాలరాజు మాట్లాడుతూ... మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి, త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, శ్రీను ,క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



# గ్రామ రెవెన్యూ సదస్సులో ఆర్జీల స్వీకరణ

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా రైతుల నుంచి మొత్తం 746 ఆర్జీల దరఖాస్తులు స్వీకరించినట్టు స్థానిక తహసీల్దార్ గిరిబాబు అన్నారు.

ఈ దరఖాస్తులలో కొత్త పట్టాదారు పాసుపుస్తకం దరఖాస్తులు 308, పట్టా పాసుపుస్తకంలో వివరాలు తప్పుగా ఉన్న దరఖాస్తులు 24, విస్తీర్ణం తక్కువ నమోదు దరఖాస్తులు 10, నిషేధిత జాబితా దరఖాస్తులు 2, సాదాబైనామ దరఖాస్తులు 268, 38ఈ దరఖాస్తులు 10, అసైన్డ్ భూమి సమస్య దరఖాస్తులు 65, భూ సేకరణ సమస్య దరఖాస్తు 1, ఇతర సమస్యల దరఖాస్తులు 58 వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సులో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను ఆర్జీల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈరోజు కూడా ప్రభుత్వ పాఠశాలలో గ్రామ రెవెన్యూ సదస్సు ఉంటుందని తెలిపారు.

# రాజకీయ కక్షతోనే సోనియా, రాహుల్ పై కేసులు

## బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్

*పరకాల ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)*

దేశంలో కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే భారతీయ జనతా పార్టీ, నరేంద్రమోడీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ప్రజాదారణను చూసి ఓర్వలేకనే ప్రతీకార చర్యలకు దిగుతూ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతీకార చర్యలకు ప్రేరేపించారని ఇది కచ్చితంగా రాజకీయ ప్రతీకార చర్య అని ఆయన విమర్శించారు. న్యాయ వ్యవస్థపై తమకు పూర్తిగా నమ్మకం ఉందని ఈ కేసులో చాలా ఏళ్లుగా రుజువులు లేకుండానే లాగాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఖచ్చితమైన ఆధారాలను సమర్పించకుండా విఫలమైందని,



అయినప్పటికిని మా నాయకుల మీద లక్ష్యంగా చేసుకొని కేసులు వేస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా, రాజకీయంగా కేసుపై పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ఎండగట్టడంతో మోడీ ఆగ్రహం చెంది కాంగ్రెస్ పార్టీ నాయకులపై కేసులు వేస్తున్నారని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కొనలేక కేసుల ద్వారా భయపెట్టాలని చూస్తుందని అయినా భయపడమని అన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శనిగరపు నవీన్

*పరకాల ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)*

ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీనియర్ శనిగరపు నవీన్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో బీఆర్ఎస్ రజతోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో 16 నెలలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్ర పాలన సుభిక్షంగా జరిగిందని, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు నాయకులను, కార్యకర్తలను, ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్, యూత్ ఆర్గనైజింగ్ కార్యదర్శి దుప్పటి మనోజ్, వార్డు యూత్ నాయకులు అంజి, సన్నీ, అ

# ప్రయాణికుల సంక్షేమమే మా ఏజెండా

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*ఏప్రిల్ 18, ప్రభాతవార్త హన్మకొండ టౌన్:*

ప్రయాణికుల సంక్షేమమే మా ఏజెండా అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. స్థానిక హనుమకొండ బస్టాండ్ లో జరిగిన కర్టసి డే, (మర్యాద దినోత్సవం) సందర్భంగా బస్టాండ్ లో ప్లాట్ ఫామ్ పై ఉన్న బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను ఆయన స్వయంగా పలకరిస్తూ ప్రతి ఒక్కరితో ఆర్టీసీ ప్రయాణం ఎలా ఉంది? సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అని ప్రతి ప్రయాణికుడిని అడగడం జరిగింది. అలాగే వారి సలహాలు సూచనలు ఇవ్వమని అడగడంతో కొంతమంది ప్రయాణికుల తమ సలహాలు సూచనలు రీజినల్ మేనేజర్ కు తెలియజేశారు. ముఖ్యంగా బస్సుల్లో సౌకర్యం బాగుందని , భద్రత కు మరో పేరు ఆర్టీసీ అని, భద్రతా ప్రయాణానికి ఆర్టీసీ తప్ప మరేది పోటీ రాదని, క్షేమంగా ప్రయాణికులను చేర్చడంలో ఆర్టీసీ ముందుందని ప్రయాణికులు రీజినల్ మేనేజర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ, డ్రైవర్, కండక్టర్లకు, రీజినల్ మేనేజర్ కి. ఆర్టీసీ అధికారులకు ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వారి సలహాలు సూచనలు పాటిస్తూ మరిన్ని సౌకర్యాలు పెంచడానికి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని ప్రయాణికులకు రీజినల్ మేనేజర్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా బస్సుల సంఖ్య పెంచాలని కొంతమంది ప్రయాణికులనుంచి సూచనలు రావడంతో, ఇప్పటికే కాలుష్య రహిత విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టామని, మరికొన్ని బస్సులు పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇటీవల ఒక పత్రికలో ప్రయాణికులు నిల్చున్నచోట బస్సు షెల్టర్లు లేవని వచ్చిన వార్తను ఆయన ఖండిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా 48 బస్టాండ్ లు ఉన్నాయని, అలాగే ట్రైసిటీలో 85 బస్ షెల్టర్లు ఉన్నాయని, మరొక 45 బస్ షెల్టర్ ల కోసం కార్పొరేషన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. కానీ కొంతమంది ట్రై సిటీలోని ప్రయాణికులు సమీప బస్టాండ్లకు, బస్ షెల్టర్లకు వెళ్లకుండా రోడ్డు మధ్యలో నిలబడి బస్సులు ఆపమని అంటున్నారని, కానీ రోడ్డు మధ్యలో కాకుండా ప్రయాణికులందరూ సమీప బస్టాండ్లు, లేక బస్సు షెల్టర్లకు వెళ్లి బస్సు ఎక్కాలని అన్నారు. రోడ్డు మధ్యలో బస్సులు ఆపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బస్టాండ్ లలో ఉన్న షాపులలో గుట్కాలు సిగరెట్లు అమ్మడం నిషేధమని, కాబట్టి ఆర్టీసీ బస్టాండ్ లలోని షాపులవారు నిషేధించిన వస్తువులను అమ్మ రాదని, ఎమ్మార్పీ రేట్లకే వస్తువులు విక్రయించాలని, కాలం చెల్లిన తిను బండారాలు, శీతల పానీయాలు అమ్మ రాదని, అలా అమ్మినచో షాపు లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. అలాగే ప్రయాణికులు బస్టాండ్ లలో తాము కొనుక్కునే వస్తువులను సరి చూసుకోవాలని, ఒకవేళ కాలం చెల్లిన తినుబండారాలు, శీతల పానీయాలు బస్టాండ్ లోని షాపులలో అమ్మినచో సంబంధిత బస్టాండుకు చెందిన డిపో మేనేజర్లకు తెలియజేయాలని , అలా తెలియజేస్తే వెంటనే ఆ షాపు యజమానులపై తగు చర్యలు డిపో మేనేజర్లు తీసుకుంటారని అన్నారు. డ్రైవర్, కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించి ప్రయాణికుల నుంచి మంచి స్పందన పొందాలని, కర్టసి సందర్భంగా నవ్వుతూ మాట్లాడుతూ వారి నుండి కర్టసి ని పొందాలని రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు పూలు, ఆర్టీసీ మోనోగ్రామ్ ఉన్న కీ చైన్లు రీజినల్ మేనేజర్ చేతుల మీదుగా ప్రయాణికులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్ వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న. వరంగల్ 1 డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, కుమార్, వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, బస్టాండ్ కంట్రోలర్ నారగోని శ్రీనివాస్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ బాసాని రవి. కండక్టర్లు. డ్రైవర్లు. ప్రయాణికులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# అదృశ్యమైన బాలుడి అప్పగింత

*గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

నాలుగు మాసాల క్రితం పాఠశాలకని ఇంటి నుండి వచ్చి అదృశ్యమైన బాలుడిని గూడూరు పోలీసులు శుక్రవారం తిరిగి అతని తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కేసముద్రం మండలం కోమటిపల్లి



పాత తండాకు చెందిన ఇస్లావత్ చరణ్ అనే బాలుడు సంక్రాంతి సెలవుల అనంతరం తాను చదువుకుంటున్న గూడూరు మండలంలోని సీతా నాగారం గిరిజన ఆశ్రమ పాఠశాలకు వెళ్లేందుకు తండ్రితో పాటు పాఠశాల వద్దకు చేరుకొని అక్కడి నుండి అదృశ్యమైపోగా ఈ సంఘటనపై అదే రోజు గూడూరు పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ఈ బాలుడి ఆచూకీ రాజమండ్రి లో లభ్యం కాగా అతనిని గూడూరుకు తరలించి శుక్రవారం తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

# డీజిల్ దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

## సిఐ క్రాంతికుమార్

*పరకాల ఏప్రిల్ 18 (ప్రభాత వార్త)*

అద్దె కారులో సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ వచ్చి పెట్రోల్ బంకుల్లో డీజిల్ పోయించుకుని చాకచక్యంగా ఉడాయిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను శుక్రవారం అరెస్టు చేసినట్లు పరకాల సిఐ వి క్రాంతికుమార్ తెలిపారు. పరకాల పట్టణంలోని హుజురాబాద్ రోడ్ లో ని హెచ్ పి పెట్రోల్ బంకులో గత నెల 25న తెల్లవారుజామున 4 గంటల సమయంలో కియా కార్లో వచ్చి రెండు క్యాన్లలో డిజిల్ పోయించుకుని ఫోన్ పే చేస్తామంటూ డబ్బులు ఇవ్వకుండా పారిపోయిన వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు సిఐ తెలిపారు. రాయపర్తి, దామెర పెట్రోల్ బంకులో, జఫర్ ఘడ్ పెట్రోల్ బంకులో కూడా ముగ్గురు సభ్యుల ముఠా డీజిల్ కొట్టించుకొని డబ్బులు ఇవ్వకుండా పారిపోయారని ఆయన తెలిపారు. పరకాలలో జరిగిన ఘటన విషయమై కేసు నమోదు చేసి గాలిస్తుండగా శుక్రవారం పట్టుబడినట్లు తెలిపారు. అరెస్టు అయిన వారిలో గీసుకొండ కు చెందిన ఏనుగుల రంజిత్, ఆత్మకూరు కు చెందిన రేవూరి నవీన్ రెడ్డినల్గొండ జిల్లా ఎక్కడశెట్టిపాలెం గ్రామానికి చెందిన కోడి రెక్క భరత్ చంద్ర లు ఉన్నట్లు సిఐ తెలిపారు. వారి వద్ద నుంచి కియో కారు, నాలుగు సెల్ ఫోన్లు, రూ. 12500లు స్వాదీనపర్చుకున్నట్లు సిఐ తెలిపారు.



# ఆలీంపూర్‌లోని ఐకేపీ సెంటర్ సమీపంలో పిడుగు

## - ఘటనలో 9మందికి గాయాలు

## - ఇద్దరి పరిస్థితి విషమం

*బచ్చన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం ఆలీంపురం గ్రామంలోని ఐకెపి సెంటర్ సమీపంలో పడిన పిడుగుపాటుకు 9మందికి గాయాలు కాగా, అందులో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం జరిగింది. మండలంలోని ఆలీంపూర్ గ్రామంలో ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో రైతులందరూ వడ్లపైన పరదలు కప్పి ఐకెపిసెంటర్ లో అందరూ నిలబడడంతో ఒక్కసారిగా సెంటర్ సమీపంలో పిడుగు పడింది. దీంతో సంఘటన స్థలంలో వంగపల్లి రంగారెడ్డి, వంగపల్లి సుశాంత్‌రెడ్డి, గంట పద్మ, భీమ్‌రెడ్డి జనార్దన్‌రెడ్డి, భీమ్‌రెడ్డి భారతమ్మ, దండ్యాల మల్‌రెడ్డి, గూడెం మంగమ్మ, పాకాల మల్లయ్య, పారుపల్లి నందిని లకు గాయలవడంతో వెంటనే 108 వాహనాల ద్వారా జనగామ ఏరియా ఆసుపత్రికి రైతులను తరలించారు. కాగా, వీరిలో సుశాంత్‌రెడ్డి, పారుపల్లి నందినిల ఇద్దరికి తీవ్రగాయాలు కాగా వారి పరిస్థితి విషమంగాఉన్నట్లు తెలిసింది. ఈ విషయం తెలిసిన వెంటనే బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి జనగామ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిగా వెళ్లి రైతులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి మెరుగైన చికిత్సకోసం వారికి



సహాయం అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల నాయకులు జిల్లా సందీప్, హరికృష్ణ, కర్రే నరేష్ ఉన్నారు.

# కాటారం వార్త

# కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో నాణ్యతకు శఠగోపం పెడుతున్న కాంట్రాక్టర్లు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ

మహదేవపూర్, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)

దక్షిణ కాశీగా పిలువబడుతున్న కాళేశ్వర పుణ్యక్షేత్రం అభివృద్ధి పనులలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు శరవేగంగా తమ జేబులు నింపుకోవడానికి మాత్రమే ఆత్రుత పడుతున్నారు తప్ప భక్తుల మన్ననలు పొందాలని మాత్రం ఆశించడం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. పలు పనులలో కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని, నాన్ లోకల్ కాంట్రాక్టర్లు, టెండర్లు లేకుండా



కూడా ఎండోమెంట్ పనుల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తూ నాణ్యత పాటించకుండా మేం చేసిన పనే సబబు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. కాళేశ్వర పుణ్యక్షేత్రం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు కేటాయించగా ఇక్కడ ఉన్న కొంతమంది స్వార్థానికి పనిచేస్తున్నారని, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఈ ప్రాంత దేవాలయం కోసం తను చేస్తున్న అభివృద్ధికి విరుద్ధంగా కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా శరవేగంగా పనులు చేయాలని సొమ్ము చేసుకోవాలని చూస్తే ఊరుకుండేది లేదని, అధికారులు వీటిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మల్హర్ రావు, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)



మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ నాగేశ్వరరావు పుత్రిక దివ్య జయశంకర్ లవివాహం శుక్రవారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరగగా అట్టి వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనే శ్రీనివాస రావు, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్ రావు, పెద్ద తుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నారా రమేష్ నాయకులు బండ రాజ్ కుమార్, అజ్మీరా బాలాజీ నాయక్, తొగారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి

## తాసిల్దార్ ను కోరిన కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి

మల్హర్ రావు, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ ప్రజలకు తాగునీటి కొరత తీర్చి వారికి స్వచ్ఛమైన త్రాగు నీరును అందించేందుకు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఏఎమ్మార్ కంపెనీ నిర్మించబోయే వాటర్ ప్లాంట్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని తాడిచెర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి మండల తాసిల్దార్ రవికుమార్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపైసానుకూలంగా స్పందించిన తాసిల్దార్ స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్ర మార్కు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట

కాటారం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)



కాటారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పల్లెలో బట్టలశెట్టి అనూష-సత్యం దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారివెంట బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, పంతకాని సదువలి, పూర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సదువలి, వంగల రాజేంద్రచారి, ఉప్పు సంతోష్, గుండ్లపల్లి అశోక్, చీమల వంశీ, కొండపర్తి రవి(రమేష్). పాగే రజాకర్, జక్కుల రాజేందర్, పర్వవేన కొమురయ్య, బియ్యని రాజయ్య, కాటవేన చంద్రయ్య, గుండోబోయిన చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న తాడిచర్ల సొసైటీ వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు

మల్హర్ రావు, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)



మండలంలోని పెద్ద తుండ్ల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ నాగేశ్వరరావు ల కుమార్తె దివ్య జయశంకర్ వివాహ వేడుకలు జిల్లా కేంద్రంలోని పుష్ప కన్వెన్షన్ లో శుక్రవారం జరగగా అట్టి వివాహ వేడుకల్లో తాడిచర్ల సొసైటీ వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఆయన వెంట దానపునేని సురేష్ రావు, ఆవిర్నేని రవీందర్ రావు,వాలా శశిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సహజీవనమే వృద్ధురాలి హత్యకు కారణమా..!?

## -వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## -వివరాలు వెల్లడించిన పోలీసు అధికారులు

## -నిందితుడిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు

కాటారం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఆదివారంపేటకు చెందిన వృద్ధురాలు హత్యకేసులో నిందితుడిని పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. మృతురాలి కూతురు ముల్కల శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలు ఒడేటి మల్లక్క నిందితుడు బారేగూడెం గ్రామం కాగజ్‌నగర్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన మొరలే శివకు చెందినట్లుగా వారు వివరించారు. ఈమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఐ ఈ.నాగార్జునరావు, కాటారం ఎస్సైలు మ్యాక అభినవ్, ఏ.శ్రీనివాస్‌లతో పాటు పోలీస్ సిబ్బంది నేరస్థలానికి వెళ్లి వివరాలను సేకరించడంతో పాటు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బ్యూరో, డాగ్ స్క్వాడ్‌లు నేరస్థలమును పరిశీలించి నేరానికి సంబంధించిన వస్తువులను సీజ్ చేసినట్లు తెలిపారు. విచారణలో భాగంగా ఈనెల 18న నిందితుడు మొరలే శివని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు వెల్లడించినట్లు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం మృతురాలి కోడలు అయిన శ్రీలత అనే మహిళతో నిందితుడికి పరిచయం అయినట్లు తెలిపారు. వాళ్లిద్దరు కలిసి కాగజ్‌నగర్‌లో సహజీవనం చేసినట్లు తెలిపారు. తరువాత నిందితుడు శివ వేధింపులు భరించలేక శ్రీలత అతన్ని వదిలి కాటారం మండలం ఆదివారంపేటకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం నిందితుడు శ్రీలతను ఎలాగైనా కలువాలనే ఉద్దేశ్యంతో ఆదివారంపేటకి వచ్చి శ్రీలతను పలుమార్లు కలుద్దాం అని అడుగగా అందుకు ఆమె నిరాకరించినట్లు తెలిపారు. దీంతో నిందితుడు శివ కక్ష్య సాధింపు చర్యల్లో శ్రీలత వాళ్ల అత్తని చంపితే ఆస్తి కోసమే శ్రీలత ఆమెను చంపిందని, ఆకేసు ఎలైనా శ్రీలత మీదకే వస్తుందని, ఆమెను రకంగా అయిన కేసులో ఇరికించి జైలుకు పంపాలనే ఉద్దేశ్యంతో ఈనెల 12న రాత్రి సుమారు 10:30కి నిందితుడు శివ అనుకున్న ప్రకారమే మృతురాలి ఇంటికి వెళ్లి నిద్రపోతున్న సమయంలో ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో అక్కడే సెల్ఫ్‌లో ఉన్న గొడ్డలితో మరలేసి ఆమె తలపై పలుమార్లు చనిపోయే వరకు కొట్టగా మంచంలోనే రక్తం కారుతూ మృతురాలు చనిపోగా నిందితుడు ఘటన స్థలం నుంచి గొడ్డలి అక్కడే పడేసి పారిపోయినట్లు తెలిపారు. కాగా శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు కాటారంలోని పత్తిమిల్లు వద్ద నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించి అరెస్ట్ చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు చేధించిన కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం, మహదేవపూర్ సిఐలు ఈ.నాగార్జున రావు, రామచందర్ రావు, ఎస్సైలు మ్యాక అభినవ్, శ్రీనివాస్‌లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# మాజీ జడ్పీ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

కాటారం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నట్లు జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు తదితరులు ఉన్నారు.



# సమాజ శాంతిని కమ్యూనిటీ పెద్దలు బాధ్యతగా తీసుకోవాలి ...

## హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్

ప్రభాతవార్త సుబేదారి:

సమాజంలో వ్యక్తులు, సమూహాల మధ్య వచ్చే వివాదాలను శాంతియుతంగా పరిష్కరించి, శాంతియుతమైన సమాజాన్ని స్థాపించడానికి కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ పిలుపునిచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవ సంస్థలు గుర్తించిన కమ్యూనిటీ మీడియేటర్ల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలను చీఫ్ జస్టిస్ శుక్రవారం ఉదయం హనుమకొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ప్రసంగిస్తూఏ వివాదమైనా, ఒక వ్యక్తి మధ్యనో లేదా వ్యక్తి సమూహాల మధ్యనో ఏర్పడుతుందని, అయితే ఆ వ్యక్తి గాని సమూహం గాని ఏదో ఒక కమ్యూనిటీకి చెందిన వారై ఉంటారన్నారు. అటువంటి పరిస్థితిల్లో అదే కమ్యూనిటీ కి చెందిన పెద్దవారు వారికి నచ్చచెప్పినట్లయితే వివాదాలు సహృద్భావ వాతావరణంలో పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని, ఈ బృహత్తర ఆలోచన నుంచి ఉద్భవించినదే కమ్యూనిటీ మీడియేషన్ విధానమన్నారు. మొదటిసారిగా భారతదేశంలో కేరళ రాష్ట్రంలో ఈ విధానం విజయవంతం అయిందని, సమాజంలోని కమ్యూనిటీ పెద్దలు కోర్టుల దాకా రాకుండా వేల సంఖ్యలో వివాదాలను పరిష్కరించారన్నారు. ఆ తరువాత ఈ విధానం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చేరి అక్కడ కూడా విజయవంతమైందన్నారు. అయితే 2023వ సంవత్సరంలో వచ్చిన మీడియేషన్ చట్టం ఈ విధానానికి చట్టబద్ధత కల్పించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా గత కొన్ని దశాబ్దాలుగా భార్యాభర్తల మధ్య తగాదాలు మరియు తల్లిదండ్రులు, పిల్లల మధ్య తగాదాలు సమాజంలో పెరిగిపోతున్నాయని వీటికి చక్కటి పరిష్కారం కమ్యూనిటీ మీడియేషన్ అని జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం, ఇంటిలో సర్ది చెప్పే పెద్దలు లేకపోవడం భార్యాభర్తల మధ్య ఈగోలు వారి మధ్య వివాదాలకు ఎక్కువగా కారణం అవుతున్నాయని వీటిని సమాజ కమ్యూనిటీ పెద్దలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయస్థానాలలోకేసులు ఉంటే, ఇరుపక్షాలలో ఒకరు గెలిస్తే మరొకరు పైకోర్టుకు వెళ్తారని కానీ కమ్యూనిటీ మీడియేషన్ విధానంలో వివాదం పరిష్కారమైతే వ్యక్తులే కాకుండా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని ఇటువంటి గురుతర బాధ్యతను పెద్దలు తమ భుజస్కంధాల మీద వేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మధ్యప్రదేశ్లోని గ్వాలియర్ లో ఒక విశ్రాంత వైస్ ఛాన్సలర్ కమ్యూనిటీ మీడియేటర్ గా సాధించిన విజయాలను వివరించారు. కలహిస్తున్న భార్య భర్తలకు ఒక తండ్రి లాగా తాత లాగ నచ్చచెప్పి వారిని కలిపినట్లు ఆయన చెప్పారన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ నిజామాబాద్ కామారెడ్డి హైదరాబాద్ లో ఈ కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు విజయవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత ఏప్రిల్ ఏడవ తారీకున కామారెడ్డి లో ఒకేసారి 12 కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, సి.హెచ్. రమేష్ బాబు ఇతర జిల్లాల న్యాయమూర్తులు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే పాల్గొన్నారు





# గంజాయి మత్తులో యువత చిత్తు..

## చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు

( పరకాల ప్రభాత వార్త)

రోజురోజుకు యువత పెడదారిన పడుతూ చెడు వ్యసనాలకు బానిసై గంజాయి మత్తులో గమ్మత్తులు చేస్తున్నారు. నేడు మద్యం ధరలను బట్టి వేల రూపాయల ఖర్చు అవసరం లేదు. రెండు బీడీ ముక్కలు లేదా సిగరెట్ కొంత గంజాయి ఆకు ఉంటే మత్తులో ఉంటామంటున్నా యువత. అతి తక్కువ ఖర్చుతో మనస్సును ఊహల లోకాల్లోకి విహరింప జేసే గంజాయి వ్యసనం చాప కింద నీరులా పాకుతోంది. ఇతర రాష్ట్రాల నుండి పరకాలకు గంజాయి మాఫియా తన కార్యకలాపాలను విస్తరించింది. ఓ వైపు అక్రమ సాగు, మరోవైపు అక్రమ రవాణా చేస్తూ అక్రమార్కులు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. గంజాయి దమ్ముకు అలవాటుపడిన యువత మత్తులో జోగుతూ తమ భవిష్యత్తు చిత్తు చేసుకుంటున్నారు. గంజాయికి విద్యార్థులు, యువత, మైనర్లు బానిసలుగా మారి, అటు ఆర్థికంగా అటు ఆరోగ్య పరంగా కష్టాలు కొని మరి తెచ్చుకుంటున్నారు. గంజాయి విక్రయించేవారు విక్రయిస్తున్న తీరు బట్టి చూస్తే సర్కారీ విభాగాల వైఫల్యాన్ని మరోమారు ఎత్తి చూపుతుంది. గంజాయి ముఠా యువతకు గంజాయిని కొంత కాలంగా అలవాటు చేసిన తీరు కలకలం రేపుతోంది. ఈ వ్యాపారం కోసం కొందరిని ఏజెంట్లు, సబ్ ఏజెంట్లుగా నియమించుకొని వారి ద్వారా యువతకు అమ్ముతున్నారు.అయితే యువత ఒక్కసారి గంజాయికి అలవాటు పడి దాని నుంచి బయటకు రాలేకపోతున్నారు. యువత బలహీనతలను ఆసరాగా చేసుకొని వ్యాపారులు తమ దందాను కొనసాగిస్తున్నారు. గతంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ గంజాయి అమ్మేవారిని కొందరిని పట్టుకుంటున్నారు. అయితే వారికి ఎక్కడినుంచి వస్తుంది ఏమిటి అనేది ఆరా తీసినప్పటికీ పూర్తిగా పట్టుకోవడంలో మాత్రం విఫలమవుతున్నారని తెలుస్తుంది. దీన్ని బట్టి చూస్తే ఈ ముఠా నెట్ వర్క్ పెద్దదిగా వుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణ ప్రాంతాలతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాలు గ్రామాలు యువత ఈ గంజాయి ఉచ్చులో 15 సంవత్సరాల నుండి 21 లోపు చదువులు అభ్యసిస్తున్న వారు కొందరైతే, వేరే రాష్ట్రాల నుండి కూలీ పని చేసుకునే వారు మరికొందరు ఉంటున్నారు. వీరు మత్తుతో పాటు అసాంఘీక కార్యకలాపాల వైపు మొగ్గుచూపుతూ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇతర జిల్లాల నుంచి కొంత మంది వ్యక్తులు తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా యువతకు అధిక మొత్తంలో అమ్ముతున్నట్లు తెలుస్తుంది.ఎండబెట్టిన గంజాయిని ప్యాకెట్ల రూపంలో మార్చి ప్రాంతాన్ని బట్టి 200 నుంచి 300 రూ. ల వరకు అమ్ముతున్న పరిస్థితి ఉంది. పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో వీటిని పొడిగా మార్చి సిగరెట్లలో పెట్టుకొని యువత ఆనందం పొందుతున్నారు. కొంతమంది పోకిరులు డబ్బులకు ఆశపడి స్మగ్లర్లతో చేతులు కలిపి బంగారు భవిష్యత్తు ఉన్న యువతను నాశనం చేస్తున్నారు. స్మగ్లర్లు తమ వ్యక్తిగత వాహనాల పైన గంజాయి తరలిస్తు పోలీసులకు అనుమానం రాకుండా గంజాయి సరఫరా చేస్తున్నారు. ఇది ఆనవాయితీగా వస్తున్నది.గత కొంత కాలంగా పోలీసులు గంజాయి అమ్మకాలపై నిఘా వేసిన కూడా పోలీసుల కళ్లుగప్పి యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. ఆకు రూపంలో ఉండే గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది.ఎవరికి చేరుతోంది అనే సమాచారం మాత్రం కనిపెట్టలేక పోతున్నారు. పరకాల పట్టణంతోపాటు గ్రామాల్లో యువత కూడా గంజాయి మత్తు కోసం దేనికైనా సిద్ధమవుతున్నారంటే అందులో అతి శయోక్తి లేదు. సులువుగా డబ్బులు సంపాదనే ధ్యేయంగా గంజాయి ముఠాలు యువకులను ఎరా వేసి మత్తులో ముంచుతున్నారు. నిర్మానుష ప్రాంతాలలో, గుట్ట ఏరియాలోని సాయంత్రపు వేళలో నిర్మానుష్య ప్రదేశంలో రెండు నుంచి మూడు బైక్ లపై 4, 5 మంది కలిసి ఈ గంజాయి విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం. వాటిని కొనేందుకు సైతం కొనుగోలుదారులు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడంతో ఉత్సాహంతో ఉండాల్సిన యువత, శరీరం సన్నగిల్లి రానురాను యవ్వనంలోనే శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. మత్తు, మద్యం, ధూమపానం వల్ల చెడు వ్యసనాల బారిన పడుతూ యుక్త వయసులోనే అనారోగ్యానికి గురవుతున్నారు. బాధితుల్లో దాదాపు 90 శాతం మద్యంతో పాటు ధూమపానం, గంజాయి, డ్రగ్స్, ఎక్కువగా ఉంటున్నారని వైద్యులు తెలుపుతున్నారు. గంజాయి సేవించడం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతూ ఆర్థికంగా బలహీనపడుతూ ప్రాణాలను కోల్పోయే పరిస్థితికి వస్తున్నాయి. దీనివలన ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు కూడా నెలకొంటున్నాయి. మత్తుకు బానిసవుతూ ఏం చేయాలో తెలియని పరిస్థితులలో ఆత్మహత్య శరణ్యమనే దిశగా యువత పూనుకుంటుంది.యువత మొదట సిగరెట్లకు అలవాటుపడి ఆ తర్వాత క్రమంగా మత్తు కోసం గంజాయికి బానిసలవుతున్నారు. గంజాయి సేవించడం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు సాకు చూపిస్తూ ఎడాపెడా గంజాయి తీసుకుంటున్నారు.గంజాయితో పాటు డ్రగ్స్ వ్యాపారం చేసే వారంతా 30 ఏళ్ళ లోపు యువకులే కావడంతో దీనికి వెనుక అసలు సూత్రధారులు ఎవరు అనేది తెలియాల్సి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.ఎవరికి అనుమానం రాకుండా గంజాయి దందా మూడుపువ్వులు ఆరుకాయలుగా నడిపిస్తున్నారు. ఎక్సైజ్, పోలీసు అధికారులు అడపాదడపా గంజాయి విక్రయాలపై చర్యలు తీసుకుంటున్నప్పటికీ వీటిపై పట్టణంలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతూ పకడ్బందీగా దృష్టి సారించలేదని కొందరు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు గంజాయి వ్యాపారం పై నిఘా వేసి అసలు సూత్రధారులను పట్టుకొని మాఫియాను అరికట్టి పెడదారిన పడుతున్న యువతను కాపాడాలని ఒకవైపు ప్రజలు మరోవైపు తల్లిదండ్రులు కోరుతున్నారు.






# హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య

పభాతవార్త సుబేదారి:

తెలంగాణ రాష్ట్ర తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు



శుక్రవారం విచ్చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ డి.సి.సి. బ్యాంకు ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన శిక్షణ !! కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు రాగా ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు.

# రై రై మంటున్న నీటి అంబులెన్సులు ..

## అపార్ట్మెంట్స్ , బస్తీల్లో పెరిగిపోయిన

## నీటి అంబులెన్స్ ల వినియోగం

## రోజురోజుకు పెరుగుతున్న ఎండలు,

## అడుగంటుతున్న భూగర్భ జలాలు.

## ఇబ్బందులకు గురవుతున్న నగరవాసులు...

ప్రభాత వార్తా సుబేదారి:

హనుమకొండ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల భూగర్భ జలాలు అడుగంటుక పోవడం వల్ల నగరం లోని బస్తీలు కాలనీలో అపార్ట్మెంట్ల లోని బోర్లు పనిచేయడం లేదు దీనివల్ల వాటర్ ట్యాంకర్లని ఆశ్రయిస్తున్నారు దీనికి తోడు పెళ్లిళ్ల గృహప్రవేశాలు ఇతరత్రా ఫంక్షన్ల వల్ల ఈ నీటి ట్యాంకర్ల వినియోగం ఇప్పుడు విపరీతంగా పెరిగిపోతుంది నీటి టాంకర్లపై ఆధారపడి చాలా కాలనీలు అపార్ట్మెంట్లు బస్తీలు వారి యొక్క అవసరాల కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న నెలలో ఏ విధమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని నగరవాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు ఇదే ఆదునుగా వాటర్ ట్యాంకర్ల యజమానులు విపరీతమైన రేట్లు పెంచుతూ 20 లీటర్ల ట్యాంకర్ కి 800 రూపాయలుగా ఛార్జ్ చేస్తున్నట్లు మీకు టాంకర్ లో తీసుకువచ్చే మీరు అపరిశుభ్రంగా ఉండటం వల్ల పిల్లలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నగర వాసులు తెలియజేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి సారించి నీటి వినియోగానికి సరిపడే కార్యక్రమాలను రూపొందించాలని నగరవాసులు నేటి సరఫరాను అందించవలసిందిగా అధికారులను ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తున్నారు





# వైద్యుల నిరక్ష్యానికి పసి ప్రాణం బలి..

మంత్రుల పర్యటనలో పసికందు మృతదేహంతో నిరసన.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిరక్ష్యానికి పసిప్రాణం బలైపోయిన ఘటన ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బండారుపల్లి గ్రామానికి చెందిన బిల్లా రవళి డెలివరీ కోసం ములుగు ఏరియా ఆసుపత్రిలో చేరింది. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సాధారణ ప్రసవం కోసం వైద్యులు వేచి చూసారు. కాగా.. గర్భిణీ స్త్రీ పరిస్థితి బాగా లేకపోవడంతో ఆపరేషన్ చేయండి లేకపోతే ప్రైవేట్ ఆస్పత్రికి అయిన వెళ్తామని కుటుంబసభ్యులు వైద్యులకు తెలిపినప్పటికి, వైద్యులు బలవంతంగా నార్మల్ డెలివరీకి ప్రయత్నించడంతో పురిటిలోనే బిడ్డ చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల నిరక్ష ్యం కారణంగానే బాబు చనిపోయాడని, చనిపోయిన తమ బిడ్డని చేతిలో పెట్టి ఏం చేసుకుంటారో చేసుకోండి.. అంటూ వైద్యులు అన్నారని బాధితులు తెలిపారు. వైద్యుల నిరక్ష ్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయిందని, తమకు న్యాయం జరిగే వరకూ కదిలేదిలేదని ఆసుపత్రి ముందు బైటయించారు. మంత్రుల పర్యటనలో పసికందు మృతదేహంతో



నిరసన. పసిబిడ్డ మృతదేహంతో జాతీయ రహదారిపై బైఠాయించిన కుటుంబ సభ్యులు.. ములుగు జిల్లా కేంద్రం నుండి వెంకటాపూర్ మండలంలో నిర్వహించిన భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కార్యక్రమానికి వెళ్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ లకు పసిబిడ్డ మృతదేహాన్ని చూపిస్తూ కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మంత్రి సీతక్క విషయం తెలుసుకుని ప్రత్యేకమైన కమిటీ వేసి బాధ్యులపై చర్య తీసుకుంటానని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## వైద్యుల నిరక్ష్యంతో పసిపాప చనిపోతే ఆ కుటుంబాన్ని మంత్రి పరామర్శించరా...?

బడే నాగజ్యోతి,
మాజీ జెడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి..



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ హంగు ఆర్భాటాలు చేయడం కాదు ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శిస్తే మంత్రికి తెలుస్తుందని, వైద్యుల నిరక్ష ్యం కారణంగా పసిపాప చనిపోతే వైద్యుల మీద చర్య తీసు కున్నారా...? అని ప్రశ్నించారు. ఆ కుటుంబాన్నైనా పరా మర్శించారా...? అన్నారు. మంత్రి ములుగు నియోజకవర్గ ప్రజల ఓట్లతో గెలిచిన నీవు ఇక్కడి ప్రజలను పట్టించుకున్నావా...? అన్నారు. భూ భారతితో మరో డ్రామా తప్ప ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. అకాల వర్షం కారణంగా మొక్కజొన్న, వరి, మిర్చి భారీగా నష్టపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని వారికి భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వడగండ్ల వర్షం కారణంగా ఇల్లు కూలిపోయిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని బడే నాగజ్యోతి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట. చంద్రమోళి, గండి కుమార్, గొర్రె సమ్మయ్య, వాంకుడోత్ రాందాసు, చంటి, రాజు, తదితరులు పాల్గొన్నారు

# అధికారుల చేతి వాటానికి ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం..?

జిఎస్పి ములుగు అధ్యక్షులు పూనెం ప్రతాప్
యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ దందాలో అధికారుల వాటా ఎంత.?

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** ఏజెన్సీ చట్టాలకు రెవిన్యూ, పంచాయితీ అధికారులు తూట్లు పొడుస్తున్నారని జిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు పూనేం ప్రతాప్ ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతచట్టాల, నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ దందాలు పెచ్చుమీరుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. వెంకటాపురం(నూగూరు) మండల కేంద్రంలో అక్రమ బహుళ అంతస్తుల పై ఎల్ టి అర్ కేసులు నమోదు అయిన నేటికి నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఏజెన్సీ కోర్టుల నోటీసు లు దిక్కరిస్తున్న ..పంచాయితీ అధికారుల మోనం లో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. 1/70 చట్టం అమలు పరిచే తహసీల్దార్ ..నేడు నిర్మాణా లు జరుగుతుంటే నాకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గిరిజన ేతరులు ప్రభుత్వ భూములను కోట్లాది రూపాయలతో కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపార దందా సాగిస్తున్న తీరు అధికారులపై విమర్శలకు తావిస్తోందన్నారు. మండలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. గిరిజనేతరులు రియల్ ఎస్టేట్ దందా యథేచ్ఛగా కొనసాగిస్తూ భారీఎత్తున భవన సముదాయాలు నిర్మిస్తున్నా రన్నారు. అధికార యంత్రాంగం మాత్రం మొక్కుబడి చర్యలకే పరిమితమవు తున్నాయని, ఏజెన్సీ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు పూను కోవడంలేదని ఆయన ఆరోపించారు. అధికారులు చేతివాటానికి అలవాటు



పడి ఏజెన్సీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి సైతం అనుమతులు లేని భవనాలకు నోటీసులకు ఇవ్వడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని పూనెం ప్రతాప్ అన్నారు .రెవిన్యూ అధికారులు ఎల్ టిఆర్ ,1/70 చట్టాలను ఆదివాసుల పైనే ప్రయోగిస్తూ గిరిజనేతరుకు వెసులుబాటు కల్పిస్తున్నారని మండిపడ్డారు. వెంకటాపురం మండల కేంద్రంలో చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు అనేక అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఇంతవరకు ఒక్క ఎల్ టిఆర్ కేసులు కూడా నమోదు చేయలేదని ఆరోపించారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలపై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇర్ప అరుణ్ కుమార్, కోరం బన్నీ, పూనెం రవి కిరణ్, ఇర్పా అశోక్, సాయి తదితరులు ఉన్నారు..

## మంత్రి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికిన మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర్

*ములుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ రామకృష్ణ రావు లకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.






## మంత్రి సీతక్కను కలిసిన లక్ష్మీదేవి పేట కాంగ్రెస్ నాయకులు

*ములుగు, ఏప్రిల్ 18, ప్రభాత వార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కని లక్మీదేవి పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. భూభారతి కార్యక్రమానికి మంత్రులు ములుగు వస్తున్న సందర్భంగా వారు ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్కను కలిసి భూభారతి ధరణికంటే మేలు జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్లు వారి ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి సీతక్కను కలిసిన వారిలో లక్ష్మ్రీదేవి పేట మత్స్య సహకార సంఘం మాజీ చైర్మన్ గాజువేన రమేష్, ఎంపీటీసీ బానోత్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజయ్య, గోస్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి కార్యక్రమానికి హాజరైన ఎస్.ఈ, డీ.ఈ

*ములుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం వెంకటాపూర్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండ సురేఖలు హాజరై భూభారతి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ములుగు, భూపాలపల్లి ఎస్. ఈ మల్సూర్ నాయక్, డి. ఈ నాగేశ్వరరావు, ఏ.డి.ఈ ఎన్. వేణుగోపాల్ లు హాజరయ్యారు.

## మిల్లర్ల సమస్యపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సన్నధాన్యంతో మిల్లర్లు నష్టపోతారనీ మంత్రికి బాదం వినతి పత్రం
మిల్లర్ల సమస్యపై స్పందించిన మంత్రి పొంగులేటి



**ములుగు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** 2024!!25 రబీ సీజన్లో వచ్చేటువంటి సన్నధాన్యం ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటున్న గొప్ప ప్రభుత్వం కానీ ఈ సీజన్లో వచ్చేటువంటి సన్నధాన్యం దొడ్డు ధాన్యం ఏదైనా కూడా బాయిల్డ్ బియ్యం మాత్రమే అవుతాయి ఏదేని ధాన్యం కొంత రా రైస్ అయినా అవి తినడానికి అన్నం సరిగా కాదు ప్రభుత్వ ఉద్దేశం పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పం గొప్పది అయినప్పటికీ అవి అన్నం కాక ప్రభుత్వం మరియు మిల్లర్లు బదనాం అయితారనీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించగా క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మరియు గౌరవాధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి మరియు రైస్ మిల్లర్లు అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరినాథ్ పాల్గొన్నారు

# జాతీయ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరామర్శ కు బీఆర్ఎస్ నాయకులతో వెళ్లడమా?

మంగపేట ఏప్రిల్ 18, ప్రభాత వార్త.

మంగపేట మండల కేంద్రం లో మాజీ ఎంపీటీసీ చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం కి హాజరైన ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ బుధవారం రోజున మంగపేట మండలం మల్లూరు మొట్లగూడెం గ్రామానికి చెందిన యాలం నరసింహారావు ఇటీవలే కురిసిన వడ గండ్ల వానకు పంట నష్టం చెందిందని తీవ్ర మనస్తాపం కు లోనయ్యి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా హుటా హుటిన హాస్పటల్ కు తీసుకువెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చికిత్స చేయిస్తున్న తరుణం లో దురదృష్ట శాతం స్వర్గస్తులవ్వగా అతని హాస్పటల్ బిల్లును సితక్క చెల్లించి ప్రభుత్వం నుండి కచ్చితంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు, ఆ కుటుంబ సభ్యులను పరామర్శ చేయడానికి వచ్చిన రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్, భద్రాచలం డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య వచ్చిన సందర్భంలో లోకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డికి గాని మండలం లో వున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుల కు గాని సమాచారం ఇవ్వకుండా రావడం పట్ల మండల అధ్యక్షులు అడగడం లో తప్పేమిలేదు అని, అదేవిధంగా ఈ నియోజకవర్గం ఎమ్మెల్యే గా ఆదివాసీ ఆడబిడ్డ సీతక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నప్పుడు శతవిధాల వారి వారి స్థాయిలను బట్టి ఓడగొట్టేందుకు ప్రయత్నం చేసిన




టిఆర్ఎస్ పార్టీ నాయకులను వీరన్న తో పరామర్శకు తీసుకెళ్లడం ఎంత వరకు సబబు అని అదే విషయాన్ని మండల అధ్యక్షులు అడగడంలో తప్పేముందని తెలియజేస్తూ గతంలో రాష్ట్ర మంత్రి సీతక్క పై కొన్ని సందర్భాలలో విమర్శలు చేసినప్పుడు ఆదివాసి సంఘాల తరపున ఎందుకు ప్రశ్నించలేదు దయచేసి సంఘాల ముసుగులో రాజకీయం చేయడం పద్ధతి కాదు అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాద మల్లయ్య, సున్నం అనందం, కోరం అబ్బయ్య, పోదేం నగేష్,అనిత పాల్గొన్నారు.

# కమలాపురంలో కొనసాగుతున్న ఐపీల పరంపర

కాంగ్రెస్ నాయకుడి నేరచరిత్రపై కరపత్రం

కరపత్రంలో బాధితుని ఆవేదన

కరపత్రంపై పోలీసుల విచారణ



**మంగపేట ఏప్రిల్18, ప్రభాతవార్త** మంగపేట మండలం కమలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెలామణి అవుతున్న కమలాపురం గ్రామానికి చెందిన ఒక ప్రముఖ వ్యక్తి, మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పేరు చెప్పి ప్రజలను బెదిరిస్తున్నాడని, ఇతను గతంలో ఐపీ పెట్టి ప్రజలను మోసం చేశాడని గతంలో అతను చేసిన పనులపై సుదీర్ఘంగా ఒక బాధితుడు కరపత్రాన్ని ముద్రించి గ్రామంలోని పలు కాలనీల్లో, ప్రధాన రహదారిపై వాటిని వేయడంతో మండలంలో కలకలం రేపింది. పెద్ద చర్చాంశనీయంగా మారింది. కమలాపురంలో రెండు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి సుమారు రూపాయలు 35లక్షల వరకు ఐపీ పెట్టి గ్రామ ప్రజలను నిలువునా ముంచాడు. గ్రామంలో ఐపీల పరంపర కొనసాగుతుంది. నేటి సమాజంలో వైట్ కాలర్ నేరస్తులు ఎక్కువయ్యారు. వారికి చట్టాలు కూడా చుట్టాల్లా తయారయ్యాయి దీనితో వారు ఇతరులను నమ్మించి డబ్బులు తీసుకుని ముంచడం సులువుగా మారింది. వారికి సరైన శిక్షలు పడకపోవడంతో సామాన్యులు మోసపోయి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. చాలా కాలం తర్వాత ఒక ప్రముఖ అధికార పార్టీ చెందిన నాయకుడిపై, అతని అవినీతి చరిత్రపై సుదీర్ఘంగా కరపత్రంలో ఒక బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో మంగపేట మండలంలో ఈకరపత్రాల అంశం చర్చాంశనీయంగా మారింది. తక్కువ సమయంలో ఎక్కువ వడ్డీ ఇస్తామని మాకు కార్లు, బంగ్లాలు, ఆస్తులు ఉన్నాయని గ్రామాల్లో తెలిసిన వాళ్ళ వద్ద నుండి డబ్బులు ఎక్కువ వడ్డీ ఆశ చూపి లక్షల్లో డబ్బులు తీసుకుని ఆమాయక ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారిని నిలువునా మోసం చేయడంతో వారి పిల్లల చదువులకు, ఆడ పిల్లల పెళ్ళిళ్ళకు, రోగాలు వస్తే ఉపయోగ పడతాయని వృద్దాప్యంలో మందులకైనా చేతిలో డబ్బులు ఉంటాయనుకుని రూపాయి రూపాయి పోగు చేసుకుని ఎక్కువ వడ్డీ వస్తుందని ఆశతో నమ్మకంగా ఉన్నట్లు నటించిన వారికి ఇవ్వడంతో వారు తిరిగి ఇవ్వకుండా ఐపీలు పెట్టడంతో వారు మోసపోయామని తెలుసుకుని చేసేది లేక చేతిలో ఉన్న డబ్బులు పోయి అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. నమ్మకంగా డబ్బులు తీసుకుని ఐపీలు పెట్టడంతో వారు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గతంలో ఇప్పటి వరకు ఆతను చేసిన మోసాలను బాధితులు కరపత్రంలో పేర్కొన్నారు. ఆకరపత్రంలో ముద్రించిన వారి పేరు పెట్టక పోవడంతో ఎవరు వేశారు అన్నదాని మీద చర్చ జరుగుతుంది, దానిపై మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి విచారణ చేపట్టారు.

# గౌడ కులస్తులను బహిష్కరణ చేసిన వి. డి. సి వారిని, కఠినంగా శిక్షించాలి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త**. నిజామాబాద్ జిల్లా, ఎర్రగట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులను బహిష్కరణ చేసిన వి డి సి వారిని కఠినంగా శిక్షి ంచాలని, రాజ్యాంగ విరుద్ధమైన వీడీసీలను నిషేధించాలని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నాడు, మండల కమిటీ ఆధ్వర్యంలో పసర రాంపూర్ సొసైటీ కల్లు గీత కార్మిక సంఘం సొసైటీఅధ్యక్షులు జక్కు రాజు గౌడ్ ఆధ్వర్యంలో తాళ్ల రాంపూర్ లో జరిగిన వీడీసీ కమిటీ పెద్దల ను తక్షణమే అరెస్ట్ చేయాలనీ,కల్లు గీత కార్మికుల తో నిరసనచేయడం జరిగింది.ఈ కార్యక్రమానికికల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా, ఎర్రగట్ల మండలం, తాళ్ల రాంపూర్ లో ఉపాధి కల్పించే 150 ఈత చెట్లను తగలబెట్టారని, గుడికి వచ్చిన మహిళలను అవమానపరిచి గెంటివేసి నా వీడిసి కమిటీ సభ్యులను తక్షణమే అరెస్టు చేయాలని ఆయన అన్నారు.రాజ్యాంగవిరుద్ధంగా ఏర్పాటు చేసిన వీడీసీ కమిటీ ల అరాచకాలు రోజు రోజు కు ఎక్కువ, అవుతున్నాయని అన్నారు. తాళ్ల రాంపూర్ లో తాళ్లు ఎక్క తు న్నందుకు వీ.డీ.సీ. కమిటీ కి డబ్బులు ఇవ్వలేదనే కక్ష తో కల్లు గీత వృత్తి నే నమ్ముకునీ జీవనం కొనసాగి



స్తున్నగీత కార్మికులను తాళ్లు ఎక్కద్దని కల్లు ఎవరు తాగద్దని చాటింపు వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈనెల 6 న శ్రీరామ నవమి పండుగ సందర్భంగా గౌడ మహిళలుగుడి కి వస్తే మీరు గుడికి రావద్దు అని, బయటకు పంపిబహిష్కరణ చేసిన వీ.డి.సి కమిటీపై చట్ట రిత్య చర్యలు తీసు కోవాలని, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.నిజామాబాద్ జిల్లాలో వివిధ వృత్తులు చేస్తున్న కుర్మ, యాదవులు, ముదిరాజ్, బెస్త, వడ్డెర, నాయి బ్రాహ్మణ, నేత, మరియు దళితులు తదితరచేతి వృత్తి దారుల ను సాంఘిక బహిష్కరణ చేస్తున్న వీ.డీ.సీ కమిటీలను శాశ్వతంగా లేకుండా నిషేధించాలని బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో జక్కు వేణు గౌడ్, జక్కు మొగిలి గౌడ్, కర్కొర్ల శ్రీనివాస్ గౌడ్, మెరుగు సుధాకర్ గౌడ్, గిరిజన సంఘం జిల్లా నాయకులు పెండగట్ల బాలరాజ్, జక్కు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన బొలెరో

యువతి కి తీవ్ర గాయాలు గాయాలు... పరిస్థితి విషమం..

**ప్రభాతవార్త వాజేడు** వాజేడు మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరిని చత్తీస్గఢ్ నుండి అతివేగంగా నడుపుకుంటూ వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న కోకిల అశ్విని కి తీవ్ర గాయాలయ్యాయి. ఢీ కొట్టిన బొలెరో వాహనం డ్రైవర్ వాహనంతో పారిపోగా తీవ్ర గాయాలైన అశ్విని ని 108 వాహనంలో ఎటునాగారం తరలించడం పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే వెంకటాపురం మండలం ఎస్సీ మర్రిగూడానికి చెందిన కోగిల అశ్విని ధర్మవరం తన బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకటాపురం వెళ్తుండగా గుమ్మడి దొడ్డి వద్ద బొలెరో వాహనం ఢీ కొట్టింది.ప్రమాదానికి గురైంది అశ్వినికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పట్టించుకోకుండా బొలెరో వాహనదారుడు వాహనం తో పరారయ్యాడు. పారిపోయిన బొలెరో వాహనదారుని కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.వాజేడు ఎస్సై రాజ్ కుమార్ బొలెరో వాహన దాడి కోసం సిబ్బందిని జాతీయ రహదారిపై నలవైపులా మోహరించినట్లు తెలిపారు.



ఏటూరునాగారం వార్త

# ప్రజా ప్రభుత్వం లో దగా పడుతున్న ఆదివాసీలు...

షెడ్యూల్ చట్టాల అమలు చేయకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించిన...

ఏఎస్పీ జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక శంకర్...



**ప్రభాతవార్త వాజేడు** పాలకులు ప్రభుత్వాలు మారిన ఏజెన్సీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉయిక శంకర్ వాజేడు మండలం లోని చంద్రుపట్ల,గంగారం గ్రామాల ఆదివాసీలతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో ఆదివాసీలు పాలక ప్రభుత్వాల చేత తీవ్ర అణచివేతకు గురవుతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం నుండి నీళ్లు, నిధులు, నియామకాలు తరలిస్తున్నారని శంకర్ అన్నారు. అపారమైన ఖనిజ సంపద కలిగిన ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీలు ఎప్పటికీ పేదవాళ్లే అని పేర్కొన్నారు. సంపద దోచుకునే పనిలో ఉన్న శ్రద్ధ ఆదివాసీలను అభివృద్ధి చేయడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజా పాలనా పేరుతో అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి గిరిజనుల గోడు పట్టించు కోవడం లేదని అన్నారు. ఇసుక ద్వారా ప్రతియేటా రెండు వేల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న ప్రభుత్వం ఆదివాసీల విద్య, వైద్యం, ఉపాధి కల్పనలో వెనుకంజ వేస్తోందని మండిపడ్డారు. షెడ్యూల్ చట్టాలు అమలు చేయకపోతే ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలు ఉద్యమ బాట పడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివాసీ చట్టాల అమలు కోసం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఎన్నో ప్రజా పోరాటాలు చేస్తోందని తెలిపారు.ఈనెల ఇరవై న వెంకటాపురం మండల కేంద్రంలో ని కాఫెడ్ గ్రౌండ్ లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర, జాతీయ నాయకుల తో ములుగు జిల్లా అధ్యక్షులు ని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. షెడ్యూల్ చట్టాలు అమలు తీరు, ఉల్లంఘన ల పైన చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి వాజేడు వెంకటాపురం మండలాల ఆదివాసీలు పెద్ద ఎత్తున హాజరువ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఇర్ప రాజు, చిక్కుడు రజిని, ఇర్ప సత్యనారాయణ, బోడెబోయిన అరవింద్, కబ్బకాల రాంబాబు, గొంది రాంబాబు ఇర్ప నరేష్, ప్రణీత్ పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు :పసర ఎస్.ఐ.అచ్చు కమలాకర్.

గోవిందరావుపేట ప్రభాత వార్త.



మండలంలోని పాపాయ్య పల్లి, రాంనగర్, మాన్య తండా, గ్రామాలలో శుక్రవారం నాడు పసర ఎస్. ఐ, ఏ. కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా స్థావరాలు పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 500 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేయగా, 25 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ, అక్రమంగా నాటు సారా తయారు చేసిన, విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని పేర్కొన్నారు. అదే విధంగా గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి గుడుంబా పై మరియు గంజాయి పై యువత కు అవగాహన కల్పించారు.

# సీతారామ ప్రాజెక్టు జలసాధన కోసం ఐక్యంగా పోరాడుదాం

**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**

*గార్ల, ఏప్రిల్18 (ప్రభాతవార్త):*

సీతారామ ప్రాజెక్టు మొదటి ప్రతిపాదనలకు అనుగుణంగా తాగు, సాగునీరు అందించేంత వరకు ఐక్యంగా పోరాటాలు సాగించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సీతారామ ప్రాజెక్టు జలసాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో పానుగంటి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు అందేలా, రైల్వేస్టేషన్ అభివృద్ధి, పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు కృషి చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపనర చేసిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాలకు జలాలు అందేవిధంగా



చట్టసభల్లో, ప్రజాక్షేత్రంలో కొట్లాడి సాధించుకుందామన్నారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో జరిగిన తప్పిదాలను టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దృష్టికి త్వరలోనే తీసుకెళ్ళి ప్రాజెక్టు విషయంలో జరిగిని పొరపాట్లు, ప్రస్తుతం జరుగుతున్న నష్టాలను వివరించి చిర్చిస్తానని తెలిపారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాలకు సీతారామప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరందించేంత వరకు ఐక్యపోరాటాలు ఆపేదిలేదని స్పష్టం చేశారు. స్థానిక రైల్వేస్టేషన్ అభివృద్ధి విషయమై, ఇంటర్‌సిటి, శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు కృషిచేస్తానని హమీఇచ్చారు. మండల అభివృద్ధి, సమస్యల సాధన, పరిష్కార విషయంలో శ్రద్ధతో, ముందుపడి సహకరిస్తున్నందుకు గాను అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపి వద్దిరాజు రవిచంద్రను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ మాజీచైర్మన్ దిండిగల రాజేందర్, రైల్వేబోర్డు మెంబర్ ఖాదర్‌బాబా, పారా నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల అఖిలపక్షం నాయకులు జంపాల విశ్వ, వజ్రం నాగేశ్వరరావు, కందునూరి ఈశ్వరలింగం, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జంపాల వెంకన్న, నాగరాజు, వేషమల్ల రాజశేఖర్, తదితరులున్నారు.

## ప్రపంచ మానవాళి రక్షణకోసమే ఏసు శిలువమార్గం

**-కన్నీరు పెట్టించిన ఏసు ప్రభు సజీవ శిలువ మార్గ ప్రదర్శన**

**-ఏసుప్రభువు, భటుల విచిత్ర వేషధారణ శిలువ మార్గం**

*గార్ల, ఏప్రిల్18 (ప్రభాతవార్త):*

40 రోజుల ఉపవాస దీక్షల ప్రార్ధనలను పురస్కరించుకొని గుడ్‌ఫ్రైడే ప్రపంచ మానవాళి జీవితాలలో వెలుగులను నింపేందుకు ఏసుప్రభువు ఈలోకానికి వచ్చిందని మనకోసం మరణించేందుకు పాపాలను ప్రాలద్రోలుటకు, పాపులను మన్నిస్తు శిలువ మార్గం వేయబడినాడని ఆర్‌సిఎం చర్చ్ విచారణ గురువు ఫాధర్ దిలీప్‌కుమార్ అన్నారు. లోకరక్షకులు ఏసుక్రీస్తు శిలువమార్గ వేయబడిన దినం శుభశుక్రవారం వేడుకలను మండలంలోని క్రైస్తవులు శుక్రవారం భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈప్రదర్శనలో క్రైస్తవులు భక్తిశ్రద్దలతో ప్రార్ధనలు, పాటలు పాడుతూ భజనలు చేయగా, భక్తులు ఏసుశిలువను తాకి పునీతులై ముక్తిపొందారు. ఈకార్యక్రమంలో సహాయ విచారణ గురువు హారీస్, సిస్టర్లు, సంఘస్తులు, క్రైస్తవ సోదరి, సహోదరులు, ఏసుక్రీస్తు శిలువమార్గం వేషధారణలో ఆకారపు కిరణ్‌కుమార్, పంతులు బాలస్వామి, ప్రేమ్‌కుమార్, శశిరేఖ, సహోదరులు తదితరులున్నారు.

### కుటుంబ నిరంకుశ ఆధిపత్య వారసత్వ దళారీ వ్యాపార

# రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఇక భరించలేరు

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు కూరపాటి వెంకటనారాయణ**

*ఏప్రిల్ 18, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ఎల్కతుర్తి సభలో కుటుంబ వారసత్వ నిరంకుశ పాలన సాగించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు బాధిత సామాజిక వర్గాలకు ఏం సమాధానం చెప్తావ్? అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు కూరపాటి వెంకటనారాయణ అన్నారు. స్థానిక బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూసాయుధ రైతాంగ పోరాటంలో 4,000 మంది అమరులై, తర్వాత 1952 నుండి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి 1560 మంది విద్యార్థి, యువతీ, యువకులు ప్రాణ త్యాగం చేసిసాధించుకున్న తెలంగాణను మీ తొమ్మిది సంవత్సరాల పాలనలో మళ్లీ మీ దొరల పాలు చేసినావు కదా! కల్లబొల్లి మాటలతో నీ గోకర్ణ గజకర్ణ విద్యలను నమ్మి ప్రజలు రెండుసార్లు ముఖ్యమంత్రిని చేస్తే నమ్మి నాన్న బోస్తే పుచ్చి బుర్రలు అయినట్లుగా బహుజన పేద వర్గాలకు, నిరుద్యోగులకు పేద విద్యార్థులకు నిరుద్యోగులకు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మొండి చేయి చూపించావు. మీ కుటుంబ సభ్యులకు దగ్గరి బంధువులకు ఇంకా సొంత సామాజిక వర్గానికి పార్లమెంటు ఉభయ సభలలో రాష్ట్ర చట్టసభలల, మంత్రివర్గంలో, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో ఇంకా వేలకోట్ల రూపాయల కాంట్రాక్టులు, కార్పొరేట్ దోపిడి వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ప్రైవేట్ వైద్య విద్య రంగాలలో అతిపెద్ద పీట వేసి రాష్ట్రంలో దళారి రాజకీయ వ్యాపార దోపిడిని ప్రోత్సహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేశారు. మిగులు బడ్జెట్ గల రాష్ట్ర ప్రభుత్వానికి 7 లక్షల కోట్ల రూపాయల అప్పు భారాన్ని మోపినావు అప్పులు పుట్నాలు పేద ప్రజలకు, సంపద , కట్నాలు ప్రభువులకు, నాయకులకు, అని పాలించారు. ప్రజల భూములు, ఆస్తులు అమ్మి మీరు తెచ్చిన అప్పులు, వడ్డీలు కట్టవలసిన దుర్గతి ఏర్పడింది. పాలకులకు బంగారు తెలంగాణ ప్రజలకు భ్రష్టు పట్టిన మద్యం తెలంగాణ చేసి రాష్ట్రంలో 80 శాతం జనాభా గల పేద ప్రజల బ్రతుకులను భ్రష్టు పట్టించారు. మద్యం విక్రయాలను పెంచి ప్రజలను నిత్యం మత్తులో దించి రాష్ట్ర ప్రభుత్వ మనుగడ మద్యం అమ్మకాలపై




ఆధారపడ వలసిన పరిస్థితి ఏర్పడింది భారత రాజ్యాంగం పక్కకు పెట్టి తమ కుటుంబ రాచరికపు రాజ్యాంగమే అమలు చేశారు. తమరి ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రితో పాటు నాలుగు క్యాబినెట్ పదవులు, లోకసభ రాజ్యసభ సీట్లు పార్టీ ముఖ్యమైన పదవులు ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా కుటుంబానికే కేటాయించు కున్నావు. తెలంగాణలో చేసిన ఆర్థిక విధ్వంసాన్ని దేశమంతా విస్తరిస్తామని ఉద్యమ టీఆర్ఎస్ ను కుటుంబ భారాస గా మార్చి తెలంగాణ ప్రజల డబ్బులు మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్ ప్రాంత ప్రజలకు పంచి పెెంటారు.తొమ్మిది సంవత్సరాల కుటుంబ నిరంకుశ పాలనలో బడుగు పేద వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్రం అప్పుల పాలు అయిందని, నిలువు దోపిడి పెరిగిందని ప్రజల డబ్బుతో నిర్మించిన ప్రగతి భవనం గేట్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకే కాదు ప్రజలకు కూడా తెచ్చుకోవడంలేదని తెలుసుకున్న ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో మీ ఊహకు, మీ పోలీసు బలగాలకు కూడా అందకుండా ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద గుండు సున్నా ఇచ్చారూ.మీ పాలన పుణ్యాన పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల నుండి విశ్వవిద్యాలయాల వరకు నిధులు, వైద్య సంస్థలు నియామకాలు, నియంత్రణ, అవస్థాపన సౌకర్యాలు నిర్లక్ష్యానికి గురై మూసివేతకు దగ్గర పడ్డాయి. మద్యం వ్యాపారాన్ని విచ్చలవిడిగా ప్రోత్సహించి మద్యం స్కాముని ఢిల్లీ దాకా విస్తరించి ఆ ప్రభుత్వాన్ని భ్రష్టు పట్టించారు.

**ధరణి పోర్టల్ రైతుల పాలిటి శాపంగా మారింది**

దొరలు భూస్వాముల పెద్ద రైతుల వద్ద ఏ నాడో కొనుగోలు చేసిన పేద మధ్యతరగతి రైతుల భూములు తిరిగి ధరణి పోర్టల్ ద్వారా పూర్వపు భూస్వాములకు భూ కామందులకు, జమీందారులకు అప్పగించే కుట్ర జరిగిందని లక్షల మంది రైతులు రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేదాయే ? . ఇది మీ పుణ్యం కాదా? అక్కరకు రాని కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తెలంగాణ పాలిటి ఒక శనేశ్వరాన్ని ప్రజల నెత్తిన పెట్టారు. అవినీతి పరులైన ఉన్నతాధికారుల సహకారముతో ప్రజాధనాన్ని, సహజ వనరులను, ప్రభుత్వ మరియు, సర్వే కాస్ భూములు, ఇసుక, బొగ్గు ఖనులను కుటుంబ సభ్యులకు సమీప బంధువులు, నాయకులు, కార్పొరేట్ సంస్థలకు, అవినీతి అధికారులకు తిలా పాపం తలా పిడికెడు లాగా పంచి పెట్టారు.

**నిరుద్యోగులకు, తెలంగాణ ఉద్యమకారులకు మొండి చెయ్యి**

ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఖాళీగా పెట్టి, ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగాలతో కొనసాగించి నిరుద్యోగుల భవిష్యత్తును బుగ్గి పాలు చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించక పోవడమే గాక తీవ్ర నిర్బంధాలకు గురిచేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాలు అంగడి సరకుగా మార్చారు. 8000 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారుగ్రామపంచాయతీల బకాయిలు ఇవ్వక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల చేతులకు బేడీలు వేసినారు. మనం బంగారు తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలలో 8000 మంది రైతు కూలీలు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. బంధువుల ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన నేరెళ్ల దళితులను చిత్రహింసలకు గురి చేసినారు, మరియమ్మను లాకప్ మరణానికి గురి చేశారు. మీడియా సంస్థలపై నిషేధం విధించారు, ధర్నా చౌక్ మూసివేశారు. ఆనాటి నిజాంల పాలనలో దొరల పాలన ఎలా ఉందో ఈనాటి మన యువతరానికి చూపించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు ముక్కలు చేసి ఘన చరిత్ర గల ఒరుగల్లు ట్రై సిటీని బంధువుల ప్రయోజనాల కొరకు రెండు జిల్లాలు చేసి వరంగల్ జైలును కూలగొట్టి 70 ఎకరాల భూమిని బ్యాంకుకు తాకట్టు పెట్టారు.ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలను అణిచివేసి కుటుంబ సంస్థలకు ప్రభుత్వం ప్రకటనల ద్వారా వేల కోట్ల సంపద సమకూర్చారు ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ, వ్యాపార, సినిమా వర్గాల ప్రముఖ వ్యక్తుల వ్యక్తిగత సమాచారం పొందడానికి పోలీసు వ్యవస్థలో సొంత సామాజిక వర్గ విశ్రాంత ఉద్యోగులను నియమించుకున్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి దుబాయ్ , లండన్ వరకు కుటుంబ ఆస్తులు విస్తరించాయి. త్యాగాల తెలంగాణలో కఠోర కుటుంబ నిరంకుశ ఆధిపత్య పాలన అనుభవించిన తెలంగాణ ప్రజలు మళ్ళీ అదే పాలన, అవమానాలు, అణిచివేతలు, నిర్బంధాలు దోపిడి కావాలని కోరుకోవడం లేదు. అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలు వెదజల్లి అధికారాన్ని తిరిగి చేజిక్కించు కోవాలని, దొరల రాజ్యం ఇంకింత పటిష్టమంతంగా అమలు చేయాలని కలలు కంటున్నారా? ఈ సందర్భంగారాజ్యాంగ నిర్మాత దివంగత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి హెచ్చరిక ముఖ్యంగా తెలంగాణ ప్రజలు గుర్తుపెట్టుకోవాలి. ప్రజలు నిత్యం చైతన్యవంతులై దురాశపరులైన పార్టీలు దోపిడి నాయకులు, అవినీతి అధికారులు కార్పొరేట్ సంస్థలు కలిసి రాజకీయ అధికారాన్ని చేజిక్కించు కోకుండా కాపాడుకోవాల్సిన కనీస బాధ్యత ప్రజలదే అని ఆనాడే అన్నాడు. అందుకే మన ప్రజాస్వామ్యం లో గోకర్ణ గజకర్ణ తక్కుటమార విద్యలు నేర్చిన నాయకులు మళ్లీ మళ్లీ వస్తుంటారు, ప్రజలు చైతన్యవంతులు కాకపోతే అణిచివేతలు మోసాలు దోపిడి మళ్లీ జరగవచ్చు. తెలంగాణ మళ్లీ మోసపోగా మిగిలిన గోచి గొంగడి కూడా దోపిడికి గురికాకుండా ప్రజలు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు, బహుజన వర్గాల ప్రజలారా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని, సామాజిక భద్రతను విద్య వైద్య రంగాల పరిరక్షణ ఉపాధి కల్పన రాష్ట్ర వనరులను కాపాడుకోవడానికి దళారి రాజకీయ వ్యాపార నాయకులను ఒక కంట కనిపెట్టాలి. నియంతృత్వ కుటుంబ వారసత్వ లక్షణాలు ఉనికి పుచ్చుకున్న దొరల రాజ్యం తిరిగి రాకుండా మనకు మరియు భావితరాల కొరకు కాపాడవలసిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు.




# పెండింగ్ డి ఏ లు, పిఆర్సి వెంటనే ప్రకటించాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన జరిగిన టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చావా రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు పదివేల మంది సభ్యులుగా చేరారని, దీనిలో చేరిన వారికి సాధారణ లేదా ప్రమాదవశాత్తు మరణించిన వారికి విరాళాలు సేకరించి ప్రతి కుటుంబానికి ఆరు లక్షల రూపాయల చొప్పున ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 37 మంది ఉపాధ్యాయులకు 2 కోట్ల 22 లక్షల రూపాయలు సంబంధిత కుటుంబాలకు అందజేశామని అన్నారు ".ఒక్కరి కోసం అందరం అందరి కోసం ప్రతి ఒక్కరం "అనే నినాదంతో ఉపాధ్యాయులను ఆదుకోవాలని టీఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ఏర్పాటు చేసిందని ,దీనివల్ల నష్టపోయిన కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో డిఏలు ప్రకటిస్తామని ,పిఆర్సి అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు ప్రభుత్వ ఏర్పడి 17 నెలలు గడిచిన గాని ఇప్పటివరకు ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు .అలాగే దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు ,రిటైర్ అయిన ఉపాధ్యాయుల యొక్క పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే సంబంధిత ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. మరో అతిథి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని ,పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు ,యూనిఫార్మ్స్ వెంటనే పంపిణీ చేయాలని ,స్కూల్ గ్రాంటును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కుటుంబ సంక్షేమ నిధి రాష్ట్ర కార్యదర్శి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ పథకంలో చేరిన ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయించుకోవాలని ,పథకం చివరినాటికి అందరు కొనసాగాలని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రంజిత్ కుమార్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుజనప్రసాద రావు, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ వి వెంకటేశ్వరరావు, హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , సిహెచ్ రవీందర్ రాజు, పెండం రాజు, సీనియర్ నాయకులు బద్దం వెంకటరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ , జిల్లా కోశాధికారి రవూఫ్ ,జిల్లా కార్యదర్శులు నామోజు శ్రీనివాస్, పాక శ్రీనివాస్, డి సమ్మక్క, కే రవీందర్, కె రమేష్, తాబేటి కుమారస్వామి, జి విజయ్, పోషాల కుమారస్వామి, ఇ రాజిరెడ్డి, డి రవీందర్, రాయబోస్, అరవిందు కుమార్, మల్లేశం, వి మహేష్, మల్సూర్, కిశోర్, చంద్రశేఖర్, రేణుక, సుస్మిత, శైలజ, నాగవెల్లి కుమారస్వామి, నీలాద్రి, వి కొర్నెల్,అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# ఉగాది టు ఉగాది డైరీ ఆవిష్కరణ

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయంలో అర్చక ఉద్యోగ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కోమాల్లపల్లి హరీష్ శర్మ, మోహనపుమఠం ఉమాశంకర్ దేవాలయ సిబ్బందితో కలిసి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ఉగాది టూ ఉగాది నూతన డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామప్ప దేవాలయం కేంద్ర పురావస్తుశాఖ ఆధీనంలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ దేవాలయం ముందు భాగంలో టూరిజం శాఖతో కలిపి అభివృద్ధికి పెద్దపీఠం వేస్తున్నారని ఉపేందర్ శర్మ పేర్కొన్నారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్రంలోని దేవాలయ అభివృద్ధి ప్రాచీన దేవాలయాల అభివృద్ధి కొరకు నిరంతరం వాటి అభివృద్ధికి దోహదపడుతూ నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతున్నారని అర్చక ఉద్యోగులు ధూపదీప నైవేద్య అర్చకుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జేఏసీ పక్షాన వినతపత్రం అందించడం జరిగిందని, త్వరలోనే ముఖ్యమంత్రి స్వయంగా తన సదస్సు ఏర్పాటు చేస్తానని అర్చక ఉద్యోగులకు హామీ ఇచ్చారని అన్నారు.



# సింగరేణితో రామప్పకు ముప్పు

## భవిష్యత్తు ప్రమాదాలపై చర్చామప్పలో ప్రపంచ వారసత్వ దినోత్సవం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

సింగరేణి ఓపెన్ కాస్ట్ కు ప్రభుత్వం అనుమతులు ఇస్తే రాబోయే రోజుల్లో దాని వల్ల వచ్చే పర్యవసానాల మూలంగా రామప్ప దేవాలయం కనుమరుగయ్యే అవకాశం ఉందని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. శుక్రవారం ఆయన కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని రామప్ప దేవాలయంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర జలవనుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తులో రామప్ప దేవాలయానికి ఏర్పడనున్న ప్రమాదాల గురించి చర్చించారు. రామప్ప దేవాలయం పరిరక్షనలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. 800 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ములుగు జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణమని అన్నారు. సింగరేణి సంస్థ 300 మీటర్ల లోతు వరకు ఓపెన్ కాస్ట్ నిర్వహించడం మూలంగా తలెత్తే ప్రమాదాలను వివరించారు. గతంలో రామప్ప దేవాలయ పరిసర ప్రాంతాల్లో భూకంపాలు వచ్చిన ఆనవాళ్లు కూడా ఉన్నాయని, సింగరేణి సంస్థ ఇక్కడ తవ్వకాలు చేపడితే రామప్ప సరస్సులో బుంగలు ఏర్పడి రామప్ప కట్ట కూడా తెగి ఆ నీటి మూలంగా దేవాలయంతో పాటు పరిసర గ్రామాలు కూడా మునిగిపోయే అవకాశాలు ఎక్కువ అని అన్నారు. సింగరేణి సంస్థ రామప్ప దేవాలయ పరిసరాల్లోకి పనులు పెట్టకుండా ప్రభుత్వం అనుమతులను ఆపి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ దేవ ప్రతాప్, ప్రొఫెసర్ సాంబయ్య, ప్రొఫెసర్ గణపతి రామప్ప పరిరక్షణ సమితి అధ్యక్షులు రామ్మోహన్రావు, మాజీ నీట్ వరంగల్ ప్రొఫెసర్ జి ఆర్ సి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విశాల సహకార సంఘం ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని కోతుల నడుమ భావు పెట్ కేశపూర్ తిమ్మాపూర్ తదితర గ్రామాలలో సొసైటీ సహకార సంఘం ద్వారా వడ్లు కొనగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సంఘ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా సి ఓ తిరుపతి మాట్లాడుతూ విశాల సహకార సంఘం ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని రైతులు కొనుగోలు సెంటర్ కు ధాన్యాన్ని తీసుకొని వచ్చి అమ్ముకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ముప్పు మహేందర్ కాగితాల శ్రీనివాస్ నోడల్ ఆఫీసర్ అఫ్జల్ సంగం శివకుమార్ వివిధ గ్రామాల రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంద్రనగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం నాయకులు బోట్ల చక్రపాణి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలో హనుమకొండ చౌరస్తాకు కూత వేటి దూరంలో ఉన్న ఇంద్రనగర్ కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోట్ల చక్రపాణి విమర్శించారు. శుక్రవారం ఇంద్ర నగర్ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించగలరు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వారి దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ రెగ్యులర్ గా తీయకపోవడం డ్రైనేజీ వెడల్పు లేకపోవడంతో వర్షం వస్తే రెండు గంటల పాటు చెరువులను తలపించే లాగా కాలనీలు ఉన్నాయని వారన్నారు అలాగే సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు ఉన్న రోడ్లను ఎత్తు పెంచి డ్రైనేజీని వెడల్పు చేసి రెగ్యులర్గా డ్రైనేజీని తీయాలని వారి డిమాండ్ చేశారు లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న జరిగే ధర్నా కు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా మండల నాయకులు మంద మల్లేశం, ఒంటెల పాపయ్య కాలనీవాసులు లక్ష్మీ ్మ రాధా అనిత వెంకటయ్య తదితరులు





# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క, సురేఖలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకులు వ్యతిరేకంగా ఏదైనా కార్యకలాపాలు నిర్వహిస్తారనే ముందస్తు సమాచారంతో వెంకటాపూర్ పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ ముందస్తు అరెస్ట్ ని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ముగింపు దశలో వారికి విడుదల చేశారు. ఈ అరెస్ట్ లో గంగుల రాజ్ కుమార్, కన్నెబోయిన వీరేందర్, వినోద్, నాగరాజు లు ఉన్నారు.

జనగామ వార్త

# రజతోత్సవ సభకు వేలాదిమంది కార్యకర్తలను తరలిస్తాం

రఘునాథపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :

రఘునాథపల్లి ఈనెల27న జరగనున్న బిఆర్ఎస్ రథతోత్సవ సభకు రఘునాథపల్లి మండలం నుండి సుమారు 5వేల మంది కార్యకర్తలు తరలిస్తున్నట్లు మండల ఇన్చార్జ్ పై కుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 27 తేదీన జరగబోయే కేసీఆర్ భారీ బహిరంగ సభకు మండలంలో 36గ్రామాలకు 6క్లస్టర్‌గా నియమించడం జరిగింది, మా క్లస్టర్ ఇన్చార్జిలు అన్ని గ్రామాలు తిరిగి ఆయా గ్రామాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు,అలాగే ప్రతి ఊరిలో జెండా గద్దె, వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్ లు పూర్తి చేయడం జరిగిందని, మండలం నుండి



5వేల మందిని సభకు తరలిస్తామని, అందుకు20 బస్సులు,30 డీసీఎంలు, 120ట్రాక్టర్లు, టాటా ఏసీలు, సిద్ధం చేశాం అని, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి వాహనానికి ఒక ఇన్చార్జి గా నియమించడం జరిగిందన్నారు. 21వ తేదినుండి ప్రతి గ్రామంలో దండోరా కార్యక్రమాన్ని కార్యకర్తలతో చేస్తాం అలాగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కంకణ బద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసి పట్ల విజయ్, మండల ఇన్చార్జిలు గూడ కిరణ్, లోక్కుంట్ల శృజన్, కొర్ర రాజేందర్ నాయక్, దుబ్బాక హరీష్ గౌడ్, చింతల బాలకృష్ణ, బండి కుమార స్వామి, ముప్పిడి సాంబ, మర్కల మహేంద్ర రెడ్డి, అక్రమ్, బాల్ని పరశురామ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్-అంజన్‌యాదవ్‌ల దిష్టిబొమ్మ దగ్ధం

జనగామ టౌన్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :



ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షాలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్, అంజన్ యాదవ్‌ల దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రమేష్, జిల్లా నాయకులు శివరాజ్ యాదవ్, పజ్జూరి లక్ష్మీనారాయణ, దేవరయ ఎల్లయ్య డా. కల్నల్ భిక్షపతి, గోధుమల అశోక్, తోకలహరీష్, ఆకుల క్రాంతి, బింగి రమేష్, విజయ భాస్కర్, చంద్రయ్య, మహిపాల్, రఫ్తార్ సింగ్, కేశపురం రవి, హరి ప్రసాద్, బాగాల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన పోలీసులు

దేవరుప్పుల, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించి దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. గురువారం అర్ధరాత్రి బైకుపై వెళ్తూ జారి కిందపడి తీవ్రంగా గాయపడి రోడ్డు పక్కన పొదల్లో పడి ఉన్న యువకుడిని, అదే సమయంలో ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ సృజన్‌కుమార్ తన సిబ్బందితో కలిసి హాస్పటల్‌కు తరలించారు. కాగా, గాయపడిన వ్యక్తిని అనిల్‌గా గుర్తించారు.

## మల్లన్న గుడికి 50వేల విరాళం

బచ్చన్నపేట, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :

బచ్చన్నపేట మండలం పడమటి కేశవాపూర్ గ్రామంలో యాదవసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. కాగా, శుక్రవారం మల్లన్న గుడికి సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ 50వేల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల సోములు యాదవ్, చల్ల సంతోష్ రెడ్డి. నిమ్మ కరుణాకర్ రెడ్డి, శేరి నర్సయ్య, నరసింహ యాదవ్, ఎర్రోళ్ల శివయాదవ్, తుప్పుడు రాములు యాదవ్, తుప్పుడు బాలయ్య యాదవ్, సింగరి రాజయ్య యాదవ్, ముదొల్ల బాలములు యాదవ్, రాజు యాదవ్, యాదవ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.



## నేడు జనగామలో బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ క్యాంప్

జనగామ టౌన్, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త):

జనగామ జిల్లా పరిధిలోని వినియోగదారులకు, జనగామ టెలిఫోన్ ఎక్చేంజ్ పరిధిలో ఈనెల19న శనివారం రోజున ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కస్టమర్ సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సబ్ డివిజనల్ ఇంజినీర్ చంద్రగిరి ప్రసాద్ తెలిపారు. ఈ క్యాంపులో బిఎస్ఎన్ఎల్ వివిధ సర్వీసులు, మొబైల్, ఇంటర్నెట్, వైఫై, సిగ్నల్ సమస్యలు పరిష్కరించ బడునని ఆయన పేర్కొన్నారు. ఈ క్యాంప్‌లో వరంగల్ ఏ.జీ. ఎం దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కస్టమర్ సర్వీస్ క్యాంప్‌ను వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోగలరని ప్రసాద్ కోరారు. ఎస్.డి.ఇ‌లు శ్రీహరి, రాంప్రసాద్, షఫీక్ తదితరులు పాల్గొంటారు.

## కాంట్రాక్ట్ - పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :




తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో అన్ని అర్హతలు ఉండి దశాబ్దకాలంపైగా బోధన కొనసాగిస్తున్న కాంట్రాక్ట్ -పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కేయూ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) కె.యు. అధ్యక్షులు బి.బాలక్రిష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వి, బి.నరసింహారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలో బోధిస్తున్న కాంట్రాక్ట్ - పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు భరోసాతో కూడిన భద్రత కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీ.వో.నెంబర్ 21 తీసుకువచ్చి యూనివర్సిటీలో బోధిస్తున్న కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంట్రాక్ట్-పార్ట్ టైం అధ్యాపకుల వ్యవస్థనే లేకుండా చేస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లయినా కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకున్నాడని, అదే తరహాలో నేడు రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి కాంట్రాక్టు మరియు పార్ట్ టైం అధ్యాపకులుగా కొనసాగుతున్న వారిని, వారి కుటుంబాలను శాశ్వతంగా అంధకారంలోకి నెట్టి వేసే కుట్రలకు పాల్పడుతున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ - పార్ట్ టైం అధ్యాపకులకు తగిన న్యాయం చేయాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ - నాన్ టీచింగ్ పోస్టులన్నింటిని రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలని,తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంట్రాక్ట్ - పార్ట్ టైం అధ్యాపకులపట్ల రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న నిర్లక్ష్య పూరిత నిరంకుశ వైఖరిని వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, సహాయ కార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు లోకేష్, శ్రీజ, వంశి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

రఘునాథపల్లి, ఏప్రిల్ 18 (ప్రభాతవార్త) :



సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఫాతేపూర్ గ్రామంలో సైబర్ నేరాలపై గంజాయి, గుట్కా హెల్మెట్ వివిధ సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా కార్యాలయం నుంచి ఫోన్‌చేసి ఓటీపీ అడిగితే ఎట్టిపరిస్థితుల్లో చెప్పకూడదని, అలా చెబితే బ్యాంకులో ఉన్న నగదు మొత్తం దోచుకుంటారని వారు అన్నారు. గుట్కా, గంజాయికి యువత దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్నిపత్రాలు కలిగి ఉండాలని, బస్టాండ్ వద్ద సాయంత్రం వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దొంగలపట్ల అపరిచిత వ్యక్తులపట్ల అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే వందకు డయల్చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలన్నారు. ఎవరైనా సబైర్నేరాలకు గురైతే సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టకు స్థల పరిశీలన

బయ్యారం,ప్రభాత వార్త, ఏప్రిల్ 18.



బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక (వెరుపు) ఊర కుంటా పరిధిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహ ప్రతిష్టకు శుక్రవారం స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ అతి త్వరలో దానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుబోతుల రాంమ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, కడియాల వెంకట్రామయ్య, పుల్లూరి బాలరాజు, చెరుకుపల్లి రవి,పేరెల్లి నరసయ్య, సీతారాములు, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రాంమ్మూర్తి, బొమ్మ కంటి రాంబాబు, సపవట్ రాందాస్, పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, బోద సాయి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, మాదారపు వీరేందర్, బాదావత్ వెంకన్న, కృష్ణ, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజులు అన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 6, 7 వార్డులలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, సెంట్రల్ ఏసీ ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు నిర్మించడం జరిగిందని తెలియజేశారు. ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 6, 7 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరళిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబాన్ని 25 ఏళ్ల సభకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు



పెండెం వెంకటేశ్వర్లు, వాసం సాంబయ్య, రామసహాయం సుధాకర్‌రెడ్డి, వార్డు అధ్యక్షులు దొంగల సురేష్, దుగ్గి రాజు, 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసరు రవి, సట్ల బిక్షపతి, గద్దల ఎల్లయ్య, ఎల్లబోయిన కట్టయ్య, చీర శ్రీను, చీక చిన్న కొమురయ్య, మోట విక్రమ్, చీర కుమార్, పావని, రవి, మొగిళి, హరిశంకర్, దేవుల్లపల్లి శ్రీను, పెండెం సాంబయ్య, ఆరవ వార్డు ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, నాయకులు గాండ్లోజు భాస్కర్, మునిగాల సాయికృష్ణరెడ్డి, కాసర్ల రవీందర్‌రెడ్డి, రాయరాకుల వీరన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో భారీగా అంబర్, గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**-కిరాణం దుకాణంపై టాస్క్‌ఫోర్సు పోలీసుల దాడులు**

**-సుమారు లక్షన్నర విలువగల నిషేదిత అంబర్, గుట్కాలు స్వాధీనం**

నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ నిషేదిత అక్రమ అంబర్, గుట్కా, తంబాకు నిలువలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పలు కిరాణం దుకాణాలు, పాన్‌షాపులు, వివిధ హోల్ సేల్ దుకాణాలలో అక్రమ అంబర్ గుట్కాలు, నిల్వలను టాస్క్ ఫోర్సు అధికారులు, పోలీసుల దాడుల్లో లభ్యం అవ్వడం కొద్ది రోజుల తర్వాత అమ్మకాలు మరింత పెరగడం హాట్‌టాపిక్‌గా మారింది. నర్సంపేట పట్టణంలో భారీ ఎత్తున నిషేదిత, అంబర్, గుట్కా, ప్యాకెట్లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాదీనం పలు అనుమానాలకు దారి తీస్తున్నది. నర్సంపేట పట్టణంలో ఒక కిరాణంలో దాడులు నిర్వహించి సుమారు 1.59 వేల రూపాయల విలువగల అంబర్ గుట్కాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్సు ఏసీపీ మధుసూదన్ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డుకు గల మణికంఠ కిరాణం దుకాణంపై పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి నిషేదిత అక్రమ అంబర్ గుట్కాలను స్వాధీనం చేసుకొని కిరాణం షాపు యజమాని దొడ్డ పుష్పలీలపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్సు ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఇలాంటి అక్రమ నిషేదిత అంబర్ గుట్కాలను నిలువచేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్సు సిఐ శ్రీధర్, నర్సంపేట ఎస్ఐ గూడ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను పకడ్బంధీగా అరికట్టాలి

**-ఈస్ట్ జోన్ డీసీపీ అంఖిత్‌కుమార్**

నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

సమాజంలో యువతను పెడదోవ పట్టిస్తు వారి ఆరోగ్యాల నాశనానికి కారణం అవుతున్న మత్తుపదార్థాల నివారణకు పకడ్బంధీ చర్యలు చేపట్టాలని వరంగల్ కమీషనరేట్ ఈస్ట్‌జోన్ డీసీపీ అంఖిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం పోలీసులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలో ఉన్న బస్‌డిపో ఆవరణంలో స్పెషల్ ట్రేయిన్డ్ నార్కో అనాలసిస్ డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గంజాయి, గుడుంబ, గుట్కా, అంబర్ తదితర మత్తుపదార్థల రవణాను అరికట్టేందుకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నివారించేందుకు ఈ చర్యలు చేపట్టామని ప్రజలకు భరోసా కల్పించేందుకే ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. యువత ఎలాంటి మత్తుకు బానిస కాకూడదని పిల్లల పట్ల తమ తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏసిపి కిరణ్‌కుమార్, సిఐ రమణమూర్తి ఎస్ఐలు రవికుమార్, అరుణ్, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే

నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

నెక్కొండ మండలం, గొట్లకొండ గ్రామంలో మహిళ సంఘాలచే నిర్వహించిన గాయత్రి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.సత్యశారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు 500 రూ. బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని, గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని



అధికారులను ఆదేశించారు. వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు. ప్రజల సంక్షేమం, రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.సత్యశారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్‌లను పూర్తి స్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా 17 శాతం మాయిశ్చర్ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్‌వో కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బండి అశోక్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఆవుల చంద్రయ్య, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, పీర్ల సీనియర్ నాయకులు చల్ల శ్రీపాల్‌రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, చల్ల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, దుదిమెట్ల రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## రెగ్యులర్‌గా బస్సు ప్రయాణం చేసే ప్రయాణికులకు సన్మానం

నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



నర్సంపేట ఆర్టీసి బస్టాండు యందు కర్టసీ డే సందర్భంగా ప్రయాణికులకు మర్యాదపూర్వకంగా గులాభీ పుష్పాలు అందించి డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. బస్సులో రెగ్యూలర్ ప్రయాణం చేస్తున్న నర్సంపేటకి చెందిన మెండు సారంగం నారక్కపేట గ్రామానికి చెందిన లెంకల ప్రనీతని శాలువాలతో సన్మానం చేసి గులాభి పుష్పాటు అందించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఏడీసీ మల్లి కార్జున్, రవీందర్, రాంబాబు, తేజస్విని, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## రజతోత్సవ బహిరంగ సభకు తరళివెళ్లాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా రజతోత్సవ బహిరంగ సభకు తరళివెళ్లాలని సీనియర్ నాయకుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో బహిరంగ సభ జరుగనున్న నేపథ్యంలో శుక్రవారం మండలంలోని పాపయ్యపేట, ధర్మతండా, అమృతండా, బోజర్వు, పుల్లయ్యబోడు, ఎల్లాయిగూడెం, చెరువు కొమ్ముతండా, పదహారుచింతల్‌తండా, బోడమాణిక్యతండా గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా బహిరంగ సభ జరుగబోతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతే పార్టీకి కలిసొస్తుందన్నారు. అదిష్టానం ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలో వాహనాలు అందుబాటులో ఉంటాయని ఇందుకోసం కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళివెళ్లి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్, సీనియర్ నాయకులు బోడ భద్రునాయక్, మండల యూత్ ఇంచార్జి కంది కృష్ణచైతన్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకను పురస్కరించుకొని మండలంలోని వివిధ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. యేసుక్రీస్తు చనిపోయి సిలువ వేయబడిన దినాన వారు గుడ్‌ఫ్రైడేగా భావిస్తారు. స్థానిక సీఎస్ఐ చర్చిలో ఫాస్టేట్ చైర్మన్ సహోదర్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేపట్టారు. మానవాళి మనుగడ పాపప్రక్షాలన కోసం యేసు ప్రభు ప్రాణాలు విడిచాడని వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టేట్ ట్రెజరర్ బండారి బిక్షపతి, గట్ల రవీందర్, ముదురుకోల సాంబయ్య మర్రి రమేష్, గట్ల హానూక్, అన్న భాస్కర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అనంత పద్మనాభ స్వామివారి కళ్యాణం

*మహాముత్తారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలోని మీనాక్షీ క్షేత్రంలో శ్రీ రంగానాథ(అనంత పద్మానాభ) సావవమి శివకేశవ ఆలయంను పునర్మించుకొని గత తొమ్మిది సంవత్సరాలు గవిపి పదవ వసంతోత్సవంలో ముందుకు పోతున్న బ్రహ్మోత్సవం సందర్భంగా శ్రీ రంగనాథ స్వామి శ్రీలక్ష్మీ భూలక్ష్మీ, శివపార్వతుల కళ్యాణం బ్రహ్మోత్సవంగా ప్రతి యేటా జరుపుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చీరల బుచ్చిరెడ్డి దంపతులు. గంట్ల దేవేందర్ రెడ్డి దంపతులు, మోతుకూరి రవి ందపతులు, కంకణాల తిరుపతిరెడ్డి దంపతులు, కంకణాల వెంకటరెడ్డి దంపతులు, కంకణాల చంద్రమౌళి దంపతులు స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి జరిపించినట్లు తెలిపారు. స్వామి కళ్యాణం అనంతరం భక్తులకు, ప్రజలకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని విక్షించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ

*కాటారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో దండవేన శ్రీనివాస్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే శుక్రవారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి వారి ఆత్మశాంతి చేకూరాలని కోరినట్లు ప్రకటించారు. వారివెంట బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, పంతకాని సడువలి, వూర వెంకటేశ్వర రావు, మందల లక్ష్మారెడ్డి, కొండగోర్ల వెంకటస్వామి, గాలి సడువలి, వంగల రాజేంద్రచారి, ఉప్పు సంతోష్, గుండ్లపల్లి అశోక్, చీమల వంశీ, కొండపర్తి రవి(రమేష్). పాగే రజాకర్, జక్కుల రాజేందర్, పర్శవేన కొమురయ్య, బియ్యని రాజయ్య, కాటవేన చంద్రయ్య, గుండోబోయిన చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## లీగల్ సెల్ అథారిటి ట్రైనింగ్ సమావేశానికి హాజరైన గిన్నారపు

*గార్ల, ఏప్రిల్18 ప్రభాతవార్త:*



లీగల్ సెల్ అథారిటి (మీడియేషన్) సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లాల ట్రైనింగ్ ప్రోగ్రాంకు గార్ల మండలానికి చెందిన మహబూబాబాద్ జిల్లా లీగల్ సెల్ అథారిటీ(మీడియేషన్) సభ్యులు గిన్నారపు మురళి తారక రామారావు పాల్గొన్నట్లు తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆద్వర్యంలో హన్మకొండలో నిర్వహించిన లీగల్‌సెల్ అథారిటి సభ్యుల ఉమ్మడి వరంగల్ జిల్లాల ట్రైనింగ్ ప్రోగ్రాంకు తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ అథారిటి చైర్మన్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సజయ్‌పాల్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రారంభి మాట్లాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర లీగల్‌సెల్ అథారిటి రాష్ట్ర జనరల్ సెక్రటరీ జస్టిస్ పంచాక్షరి, హనుమకొండ జిల్లా సెషన్ కోర్టు జడ్జి జస్టిస్ రమేష్‌బాబు, వరంగల్ జిల్లా సెసన్‌కోర్టు జడ్జి గీతాంబ, మహబూబాబాద్ జిల్లా సెసన్ కోర్టు జడ్జి, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల సెసన్ కోర్టు జడ్జీలు పాల్గొన్నారని, మహబూబాబాద్ జిల్లా లీగల్ సెల్ అథ్యారిటి(మీడియేషన్) సభ్యులుగా ట్రైనింగ్ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగిందని ఆయన పెర్కొన్నారు.

## రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి సాధించాలి

*భూపాలపల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*



సింగరేణి గనులలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధనకు ఉద్యోగులు కష్టపడి పని చేయాలని ఆ సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనులను జిఎం కాన్ఫరెన్స్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా ఉత్పత్తి ఉత్పాదనలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని అండర్ గ్రౌండ్, ఉపరితల గనులలో నిర్దేశిత లక్ష యమును చేరుకునేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు ప్రతి ఒక్కరూ రక్షణ నియమాలను పాటిస్తూ లక్ష యసాధన వైపుగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం క వీంద్ర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుడాడుపల్లిలో పోషణ పక్షం ప్రోగ్రాం

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:*



పోషకాహారం ప్రాముఖ్యత గురించి రక్తహీనత నివారించుట తల్లిపాల ప్రాముఖ్యత గురించి అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటుచేసిన సమావేశంలో సూపర్వైజర్ సునీత పాల్గొని మహిళలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించిట ఊబకాయం నివారించడం గురించి తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శారద అమ్మక మహిళలు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

*రేగొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దామరంచ పల్లి గ్రామానికి చెందిన బండి కుమారస్వామి మండల కేంద్రంలోని రావులపల్లి లో ఉన్న అత్తగారింటికి ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్ద బస్టాండ్ వద్ద మహాదేవ్ పూర్ నుండి హనుమకొండ వైపుకు అతి వేగంగా వెళుతున్న కార్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న బండి కుమారస్వామికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 వాహనంలో హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ ఎన్ సందీప్ కుమార్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రూరల్ గ్రామాలలో రాజ్యాంగం పై అవగాహన

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:*



రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష యంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు రూరల్ మండల అధ్యక్షులు శంకరి రామచంద్ర ఆధ్వర్యంలో నాగారం ఆజం నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ యాత్ర నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోట సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల శీను, రాజు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.




## పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్‌ల అప్పగింత

*చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*



పోగొట్టుకున్న రెండు మొబైల్ ఫోన్ ల ను సీఐ మల్లేష్ చేతుల మీదుగా బాధితులకు శుక్రవారం అందజేశారు. జూకల్ గ్రామానికి చెందిన సిరిగిరి రవీందర్, చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఉప్పుల రాజేందర్ లు గత రెండు నెలల క్రితం తమ మొబైల్ ఫోన్ ల ను పోగొట్టుకున్నారు. సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా మొబైల్ ఫోన్ ల ను గుర్తించి , ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఐ మల్లేష్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఇందుకు సహకరించిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ను సీఐ మల్లేష్ ఎస్సై శ్రావణ్ కుమార్ లు అభినందించారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కరువు

### జిల్లాలో హార్టికల్చర్ అధికారులు అడ్రస్ గల్లంతు

### ఎండిపోయిన ఆయిల్ ఫామ్ చెట్లు

*చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:*



ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అత్యధిక లాభా లు ఉంటాయని, ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో మండలంలో రైతులు ప్రభుత్వ ప్రకటన లను పరిగణలోకి తీసుకొని వేలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి లాభాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాల్సిన హార్టికల్చర్ అధికారులు అడ్రస్ లేకుండా పోవడంతో రైతులు పంటలను సాగు చేసి తీవ్రంగా నష్టపోతున్నట్లు వాపోతున్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అత్యధిక లాభా లు గడించవచ్చునని పేర్కొన్నాయి. పంటల సాగు అనంతరం ఆలస్యంగా లాభాలు ఉంటాయని పేర్కొన్నాయి. ఆయిల్ ఫామ్ మొక్కలను సబ్సిడీపై రైతులకు అందించాల్సిన ఏజెన్సీలు రైతుల వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులకు విక్రయించి రైతులను దగా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.



అయితే తొలుత రైతులు సాగు చేస్తున్న పంటల సాగుపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. హార్టికల్చర్ అధికారులు జిల్లా కేంద్రాలకు పరిమితమే అవగాహన కల్పించకపోవడం మూలంగా చెట్లు పూర్తిగా ఎండిపోయి దర్శనమివ్వడం విమర్శలకు తావిస్తుంది. జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్ లను రైతులు సాగు చేస్తున్నారు. రైతులకు అవగాహన లేక పంటల సాగుపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పంటలు సాగు చేసి ఏళ్లు గడుస్తున్నా, నేటి వరకు మార్కెటింగ్ లేకపోవడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి, ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: రైతులు పండించి పంట చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని శనిగపురం, అయోధ్య, పర్వతగిరి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్ధతు ధరపొందాలన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2320, కామన్ రకానికి రూ.2300 ధర



చెల్లిస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ సారి కూడా సన్నరకం ధాన్యానికి రూ.500బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ప్రభుత్వం నిబందనల మేరకు తేమ 17శాతం ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని జాప్యం లేకుండా వెంటనే లారీలల్లో మిల్లులకు తరలించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వారికే బోనస్ వర్తిస్తుందన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రవాణా, హామాలి, గొనెసంచుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భగవాన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, శంతన్ రామరాజు, మెప్మా డిఎంసి విజయ, ఎపిఎం తిలక్, మెప్మా సిఎల్ఆర్‌పి ఉమ, ఆర్.పిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

బయ్యారం,ఏప్రిల్18,ప్రభాతవార్త:



వక్ఫ్‌బోర్డు చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా బయ్యారం మండలకేంద్రంలో శుక్రవారం ముస్లిం, మైనార్టీ సంఘాల ఆధ్వర్యనంలో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు మాట్లాడుతూ మైనార్టీ హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్‌బోర్డు బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ సవరణలు ముస్లింలనే కాకుండా ఇతర మైనార్టీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ బిల్లు వక్ఫ్‌బోర్డు స్వయం ప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకొస్తుందన్నారు. ముస్లిమేతరులను వక్ఫ్‌బోర్డులో చేర్చడాన్ని తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. ఇదే విషయంపై సుప్రింకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించిందన్నారు. ఇకనైనా కేంద్రప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకొచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు మహ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం, జిలాని, యాకుబ్‌పాషా, షబ్బీరుద్దిన్, గౌస్, బడా సయ్యద్, సలీం, లతీఫ్, మౌలా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్‌సేవాలాల్ బోగ్‌బండారోను విజయవంతం చేయాలి

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,ఏప్రిల్18,ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీసద్గురు సంత్ సేవాలాల్ బోగ్ బండారో కార్యక్రమాన్ని స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఈ నెల 20న నిర్వహిస్తున్నందున పార్టీలకు అతీతంగా గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్‌సేవాలాల్ బోగ్‌బండారో కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఆరాధ్య దైవం ఉత్సవానికి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చి గిరిజనుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. వారి వెంట జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఐలమల్లు, తాజుద్దిన్, ప్రమోద్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నా లచ్చయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే

మరిపెడ,ఏప్రిల్18,ప్రభాతవార్త: మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ జిన్నా లచ్చయ్య ఈ నెల 11న రోడ్డు ప్రమాధంలో గాయపడగా శుక్రవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ పరామర్శించారు. త్వరగా కొలుకోవాలని, ప్రజా



సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ మేరకు రూ.5000 ఆర్ధికసాయం అందజేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దిన్, నాయకులు శ్రీనివాసరెడ్డి, అఫ్జల్, రమేష్, సురేష్, శ్రీను, రియాజ్‌పాషా, విరాంజి, వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఘనంగా గుడ్‌ఫ్రైడే దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్18,ప్రభాతవార్త: గుడ్‌ఫ్రైడే దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక మహబూబాబాద్ సమీపంలో ఉన్న చర్చిలో ప్రత్యేక ప్రార్ధనాలు చేయగా చర్చి ఫాస్టర్ బోధనలు వినిపించారు. అనంతరం సిలువను మోస్తూ శనిపురం సమీపంలోని చర్చి వరకు ప్రదర్శనగా వెళ్లి చర్చిలో సిలువను ఏర్పాటు చేసి ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ మత పెద్దలు మాట్లాడుతూ ఈ గోప్ప రోజున ఏసుక్రీస్తు సిలువను మోసి అక్కడే పరమపదించారు. పట్టణంలోని క్రైస్తవులందరు పరిశుద్ధ వ్యాక్యాలను పాటించాలన్నారు. క్రీస్తూ అడుగుజాడల్లో నడువాలన్నారు. అందరు కూడా పాపవిమోచనాన్ని పొందాలన్నారు. ప్రపంచ



మానవుల కోసం ఏసుక్రీస్తు వారు పాపంలో, శాపంలో జీవిస్తూ ఉన్నవారి కోసం తన కుమారుడైన ఏసుక్రీస్తును సిలువలో మలయాగమయ్యారు. దీనికి గుర్తుగా దేవుని యొక్క ప్రేమ, కరుణ, దయ, జాలి, బాధ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ లోకంలో సుఖసంతోషాలతో సౌభ్రాతృత్వాలతో ప్రతి ఒక్కరు ప్రపంచ ప్రజలు ప్రేమ, జాలి, దయా, కరుణ, కలిగి ఒకరి ఎడల ఒకరికి ప్రేమానురాగాలు పంచుతూ జీవించాలని అప్పుడే ఏసుక్రీస్తు సిలువలో బలియాగం అయిన దానికి విలువ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు పొరుగువారిని ప్రేమించినట్లైతే ఈ ప్రపంచంలో దాడులు, దౌర్జన్యాలు, మోసాలు జరుగవని ఏసు సిలువ రక్తంలో గుర్తించుకొని ఆయన నడిచిన మార్గంలో ఉండాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

## రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మరిపెడ,ఏప్రిల్18,ప్రభాతవార్త:



మున్సిపాలిటి పరిధిలోని శ్రీరామ విలాస్ బజార్‌లో ప్రజలు రోడ్డు విస్తరణ పనులకు మున్సిపాలిటి అధికారులకు సహకరించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే మున్సిపాలిటి అభివృద్ధి సాద్యమన్నారు. మెయిన్‌రోడ్డుకు దగ్గరగా ఉన్న 11ఇండ్లు తప్పనిసరిగా మున్సిపాలిటి అధికారులు గుర్తులు పెట్టిన వరకు తొలగించాలన్నారు. మే నెలలో సిసి రోడ్డు వేయిస్తామన్నారు. ప్రధాన రహదారి తర్వాత శ్రీరామవిలాస్ రోడ్డు పెద్దదన్నారు. రోడ్డు వెడల్పులో ఇండ్ల స్థలం తక్కువే పొవచ్చని, వ్యాపారాలు మాత్రం మిన్నగా జరుగుతాయన్నారు. మున్సిపాలిటి అధికారులు ఇచ్చిన గడువులోపు ఇండ్ల గొడలు తొలగించాలని లేనిపక్షంలో అధికారులు జెసిబి సహాయంతో ఇండ్లను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజలు సకాలంలో ఇంటి, నల్లా పన్నులు చెల్లించి అభివృద్ధికి తొడ్పడాలన్నారు. ఎవరైనా అక్రమంగా నల్లాలు, నూతన గృహాలు నిర్మిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అఫ్జల్, ఎస్.కె తాజుద్దిన్, అప్సర్, నర్సింహారెడ్డి, ప్రమోద్, ఇస్మాయిల్, రమేష్ ఉన్నారు.

## అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు

**-బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల**

బయ్యారం,ఏప్రిల్18,ప్రభాతవార్త:



బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని బాలాజిపేట అటవీ ప్రాంతం లో వన్యప్రాణులను వేటాడి ఉచ్చులతో వాటిని చంపి మాంసాన్ని విక్రయించే బాలాజిపేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు వివరాలు వెల్లడిస్తూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ వాటిని చంపి విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అటవీ జంతువులను వేటాడి చంపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అడవిని రక్షించి అటవీ జంతువులను సంరక్షణ చేయడంతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎవరికి కూడా అడవిలోకి వెళ్లి జంతువులను వేటాడి చంపే అధికారం లేద న్నారు. మానవ మనుగడకు జంతువులు ఎంత ముఖ్యమో, అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా.మురళినాయక్

నెల్లికుదురు,ఏప్రిల్ 18, ప్రభాతవార్త



రైతు సంక్షేమమే కాంగ్రేస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని,సన్నొడ్లు పండించే రైతులకు కాంగ్రేస్ ప్రభుత్వం రూ.5వందలు బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్స హిస్తుందని స్ధానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని మునిగలవీడులో ఐకేపి,పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన,నెల్లికుదురులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన,రామన్నగూడెంలో ఐకేపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన,కాచికల్‌లో ఐకేపి ఆధ్వర్యంలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనపుగోలు కేంద్రాలను స్ధానిక అధికారులు,పిఏసిఎస్ చైర్మెన్లు, నాయకులు,రైతులతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రామన్నగూడెం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .ప్రభుత్వం మద్దతు ధరతోపాటు అదనంగా రూ.5వందలు బొనస్ ఇస్తున్నందున రైతులు దళారుల చేతిలో తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దన్నారు. వర్షాలు పడే పరిస్ధితులున్నందున రైతులు వెంటవెంటనే ఆరబెట్టుకుని,టార్పిలిన్లు దగ్గర ఉంచుకుని వర్షం పడితే రక్షణ చర్యలు చేపట్టుకోవాలని రైతులకు,మ్యాచర్ వచ్చిన వెంటనే కాంటాలు పెట్టి దాన్యంను తరలించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహాకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న, అధికారులు జిల్లా సహాకార సంస్థ అడిటర్ అనంద్‌బాబు,ఎంఏఓ యాస్మిన్, ఎంపిఓ పద్మ,అర్ఐ అబ్దుల్ రహీం,ఏపిఎం వర్దయ్య, నాయకులు సత్యపాల్‌రెడ్డి,గుగులోతు బాలాజీ నాయక్,కాసం లక్ష్మారెడ్డి,పట్నంశెట్టి నాగరాజు, ఇట్టి దేవేందర్‌రెడ్డి,ప్రభాకర్‌గౌడ్,పులి వెంకన్న,వెన్నం క్రాంతి,మద్ది రాజేష్,సలుగు హోన్మంతు,సలుగు వీరేష్,ఇసంపెల్లి వెంకట్,పల్లె యాకయ్య,పిఏసిఎస్ నెల్లికుదురు సిఈఓ బందారపు యాదగిరి,సిసిలు పుల్లయ్య, వెంకటయ్యలతోపాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు,రైతులు,కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 18



రైతులు ధాన్యమును విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకే తీసుకురావాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురలి నాయక్ సూచించారు మండలంలోని పలు గ్రామాలలో చిన్ననాగారంలో రాజమాత ఐకెపి సెంటర్, ఇనుగుర్తిలో సెంటర్ వన్, చిన్నముప్పారంలో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్ల కు 2320 మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని అది కూడా కాంటాలు అయి నా వెంటనే రైతుల ఎకౌంట్లో ప్రభుత్వం జమ చేస్తుందని మన రైతులు పండించిన వడ్లను మనమే తినాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవారికి సన్న బియ్యం ఉచితంగా అందిస్తున్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,జిల్లా నాయకులు బైరు అశోక్,చిన్నాల కట్టయ్య,పిఎసిఎస్ లు చైర్మన్ దీకొండ వెంకన్న,గుండా వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,ఏ ఇ ఓ ముజాహిద్,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్,రావుల మల్లేశం,శ్రీనివాసరెడ్డి,మామిడి జనార్ధన్,కామినేని సురేష్,ఎంపీటీసీ కదిరే జగన్,బైరు శ్రీనివాస్,కోయ్యడి యాకాంతం,వల్లంల మురళి,బైరు రాజేష్,సెంటర్ నిర్వాహకులు శ్రీమతి,కోమలత,రమేష్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి బూత్ అధ్యక్షుడికి పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండలంలో ని పాపయ్యపేట గ్రామంలో బిజెపి బూత్ అధ్యక్షున్ని ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. బూత్ అధ్యక్షుడు కందాల చంద్రమౌళి తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఆ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల రమేష్, గుండె లక్ష్మినర్సయ్య, దామెరుప్పుల శ్రీను, యాకయ్య, రాజశేఖర్, నరేష్ తదితరులు ఉన్నారు.

## దాన్యం ఎక్కువ,పాడి క్లీనర్‌లు తక్కువ

### పాడి క్లీనర్‌లకోసం రైతుల మద్య పోటీ

నెల్లికుదురు,ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లికుదురు కోనుగోలు కేంద్రంనకు పార్వతమ్మగూడెం,నెల్లికుదురు రెండు గ్రామాల రైతులకు ఒక్కటే దాన్యం కొనుగోలు కేంద్రం కావడంతోపాటు ఈ కొనుగోలు కేంద్రంలో రైతులు ఎక్కువగా ఉండటం,అదే క్రమంలో వరిదాన్యం పండించే రైతులు కూడ ఎక్కువగా ఉండటంతో కొనుగోలు కేంద్రానికి దాన్యం అమ్ముకొవడానికి రైతులు తెచ్చుకున్న వరిధాన్యం ఎండిన తరువాత తాలు,మట్టిపెల్లలు లేకుండా శుభ్రంగా పాడిక్లీనర్ ద్వార పట్టుకోవాలి,కానీ నెల్లికుదురు కొనుగోలు కేంద్రానికి ఒక్కటే పాడిక్లీనర్ ఉండటంతోపాటు,గంటగంటకు మారుతున్న వర్షంపు మబ్బులను చూసి రైతులు అందోళన చెందుతున్నారు.ఈ నేపద్యం రైతులు వారివారి వరిదాన్యం వరిదాన్యం తడుకకుండా రక్షించుకోవడం కోసం రైతుల మద్య పోటీ పెరిగి ఎండిన దాన్యంను శుభ్రం చేసుకొవడానికి సిద్ద పద్తుతున్నారు,కానీ పాడిక్లీనర్ ఒక్కటే ఉండటంతో నేను మొదట పట్టుకుట్టా అంటే నేను మొదట పట్టుకుంటానని,రైతుల మద్య తీవ్రమైన పోటీ పెరిగడంతోపాటు ఘర్షణకు చోటుచేసుకునే ప్రమాధం పొంచి ఉందని,ఈలోగా వర్షం పడితే ఎండిన దాన్యం కాస్త వర్షంపాలు కాకతప్పదని రైతులు ఆంధోళన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు గ్రహించి నెల్లికుదురు,నెల్లికుదురు కొనుగోలు కేంద్రానికి 2,3 పాడిక్టీనర్‌లు సిద్దంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి

పర్వతగిరి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 9గంటల సమయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుచే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేయనున్నట్లు పంపిణికి అర్హత పొందిన లబ్ధిదారులు సరైన సమయానికి కార్యాలయానికి వచ్చి చెక్కులను స్వీకరించాలని తహసీల్దార్ ఒక ప్రకటణ ద్వారా పేర్కొన్నారు.

# తొర్రూరు వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,ఏప్రిల్18,ప్రభాతవార్త:



రైతులు మద్య దళారుల నుండి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చోక్లతండా గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం బోనస్ అందజేశామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీను, బానోత్ రాము, శ్రీను, వెంకన్న, దేవేశ్వరరావు, రంగయ్య, రాంచంద్‌నాయక్, హుస్సేన్, కొండయ్య, సుధాకర్, మంగిలాల్, రవీందర్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

కేసముద్రం,ఏప్రిల్18,ప్రభాతవార్త:



మండలంలోని అమినాపురం క్రీస్తు విజయ సహవాసం చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ భక్తులు చర్చివద్దకు చేరుకొని ప్రార్ధనలు నిర్వహించారు. చర్చ్ ఫౌండర్ రెవరెండ్ డాక్టర్ అడ్డాల మోజస్ మాట్లాడుతూ ప్రపంచ మానవుల కోసం ఏసుక్రీస్తు వారు పాపంలో, శాపంలో జీవిస్తూ ఉన్నవారి కోసం తన కుమారుడైన ఏసుక్రీస్తును సిలువలో మలయాగమయ్యారు. దీనికి గుర్తుగా దేవుని యొక్క ప్రేమ, కరుణ, దయ, జాలి, బాధ్యతను తెలియజేస్తుందన్నారు. ఈ లోకంలో సుఖసంతోషాలతో సౌభ్రాతృత్వాలతో ప్రతి ఒక్కరు ప్రపంచ ప్రజలు ప్రేమ, జాలి, దయా, కరుణ, కలిగి ఒకరి ఎడల ఒకరికి ప్రేమానురాగాలు పంచుతూ జీవించాలని అప్పుడే ఏసుక్రీస్తు సిలువలో బలియాగం అయిన దానికి విలువ ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు పొరుగువారిని ప్రేమించినట్లైతే ఈ ప్రపంచంలో దాడులు, దౌర్జన్యాలు, మోసాలు జరుగవని ఏసు సిలువ రక్తంలో గుర్తించుకొని ఆయన నడిచిన మార్గంలో ఉండాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ వేడుకల్లో క్రైస్తవ మతపెద్దలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు గురికాకుండా చర్యలు

నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని నెక్కొండ నుంచి పెద్దకోర్పోలుకు వెళ్లే రోడ్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న ముళ్ల పొదలను, చెట్లను తొలగించి ఆక్సిడెంట్ కాకుండా అదేవిధంగా నెక్కొండ బ్రిడ్జి మీద ఎంఆర్వో ఆఫీస్ ఎదురుగా రోడ్డు గుంతల మయం ఉండటంతో మొరంపోయించినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ఈ చర్యలను చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేస్తున్నప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్‌లను కలిగి ఉండటంతో పాటు హెల్మెట్, సీటుబెల్టు ధరించి వాహనాలను నడుపాలన్నారు. త్రాగి వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవదన్నారు. పరిమితికి మించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

# ఆశలు కల్పించి మోసం చేసిన కాంగ్రెస్

## మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

*గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవా*

ఎన్నికల ముందు ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఆరోపించారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు బిఆర్ఎస్ కు అధికారం ఇవ్వకుండా ఎంత పెద్ద తప్పు చేశామన్నది ప్రజలు ఇప్పుడు గమనిస్తున్నారని అన్నారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన వారు ఆ పార్టీ అసలు రంగు తెలుసుకొని మళ్లీ బిఆర్ఎస్ గూటికే చేరుతున్నారన్నారు. తనకు కోట్లాది రూపాయలు ఆశ చూపిన కూడా తాను పార్టీ మారకుండా కేసీఆర్ మార్గదర్శనలో నడిచేందుకే నిర్ణయించుకొని ముందుకు సాగుతున్నానన్నారు ఈనెల 27న ఎలుకతుర్తిలో జరిగే బి.ఆర్.ఎస్ భారీ బహిరంగ సభకు మానుకోట నియోజకవర్గం నుండి పదివేల మంది తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్నారు. గూడూరు మండలం నుండి కూడా పెద్ద సంఖ్యలో బహిరంగ సభకు తరలి రావడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కొబల్ తండా కు చెందిన మాజీ ఎంపీటీసీ భర్త భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో తిరిగి చేరగా వారికి శంకర్ నాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎండి కాసిం, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్ లతో పాటు జలగం సంపత్ రావు, కటార్ సింగ్, వేణుమాధవరెడ్డి, రహీంపాషా, నరసింహ నాయక్, సురేష్ నాయక్, బానోతు మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవా*

మండలంలోని అయోధ్య పురం గ్రామంలో అక్కడి స్వర్ణ భారతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేయని ఎన్నో కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్నదన్నారు. సన్న రకం దాన్యం సాగు చేసేందుకు రైతన్నలను ప్రోత్సహించడానికి బోనస్ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కూడా తమ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేత, వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, ఎల్ల నరేష్ రెడ్డి లతోపాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

### చెక్కుల పంపిణీ, కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)*

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గట్లకనిపర్తి, మైలారం, పెద్దకోడేపాక, జోగంపల్లి, కొప్పుల వసంతాపూర్, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, పత్తిపాక, శాయంపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పేర్కొన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లు యజమానులు రైతులను మోసం చేయకూడదని, ఒకవేళ అక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పండించిన సన్న వరి ధాన్యం కు బోనస్ రూ.500 ఇస్తుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్ 52 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఎప్పటికప్పుడు లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏవో గంగా జమున, ఆర్ ఐ రమేష్ ఖన్నా, వరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ, వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న), చల్ల చక్రపాణి, దూదిపాల బుచ్చిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శరీర దానం చేసే కుటుంబాలకు ఉచిత ఫ్రీజర్ ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి

### సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్

*ఏప్రిల్ 18, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఆరు జిల్లాలకు సంబంధించిన ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త, అవయవ, శరీర. నేత్ర, చర్మ దానాలతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాలను గ్రామ గ్రామానికి విస్తరింప చేయడానికి ఆరు జిల్లాలకు బాధ్యులను ఎన్నుకొని పలు తీర్మానాలు చేయడం జరిగింది. తీర్మానాలలో 1. శరీర దానం చేసే ప్రతి కుటుంబానికి ఉచిత ఫ్రీజర్, ఉచిత అంబులెన్స్ సౌకర్యం ప్రభుత్వ మెడికల్ కాలేజీలు సమకూర్చాలి. 2. సెలవు దినాల్లో కూడా పార్థివదేహాన్ని తీసుకునే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచి సంబంధిత అటానమి అధికారి శరీర దాన కుటుంబ సభ్యులను గౌరవంగా ఆహ్వానించాలి. 3. నేత్ర సేకరణ శిక్షకులను ప్రతి జిల్లాలో 24 గంటలు సేవలందించుటకు నియమించాలి. 4. ప్రభుత్వం, ఐ బ్యాంకులు నేత్ర అవయవ దానాలను చనిపోయిన వ్యక్తులు దానం చేసే విధంగా తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేసి ఆదర్శంగా నిలవాలి. 5. నేత్ర, అవయవ, శరీర. దాన కుటుంబాలకు, ఈ అంశాలపై కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం సహకారం అందించాలి అని అన్నారు. అనంతరం ఆరు జిల్లాలకు నూతన కమిటీలు వేయడం జరిగింది. వరంగల్ : ఎన్ వేణు మాధవ్ అధ్యక్షులు. జి కుమార్ స్వామి ప్రధాన కార్యదర్శి, ఏ సంపత్ కుమార్ పి వేణు ఉపాధ్యక్షులు, సుబ్బారావు గౌరవ అధ్యక్షులు. హనుమకొండ : కే. శంకర్రావు అధ్యక్షులు, ఎం సదానందం ప్రధాన కార్యదర్శి. కే. రామచంద్ర రెడ్డి, జి. రాజలింగం ఉపాధ్యక్షులు. టి. శ్రీనివాస స్వామి సంయుక్త కార్యదర్శి, కె పురుషోత్తం గౌరవాధ్యక్షులు.

వరంగల్ హన్మకొండ : ముఖ్య సలహాదారులుగా టి. శ్రీరంగస్వామి, ఎం రవీందర్. మహబూబాబాద్ : ఎస్. డి. గౌస్ కన్వీనర్, ములుగు : పెండ్యాల ప్రభాకర్ కన్వీనర్. జనగామ వి. కుమార్ స్వామి కన్వీనర్. వి ఎల్లయ్య కో కన్వీనర్, హనుమకొండ పట్టణం ఎస్. మంజుల అధ్యక్షురాలు, టి నందకిషోర్ ఉపాధ్యక్షులు. ఉమ్మడి వరంగల్ జిల్లాల కోఆర్డినేటర్ (ఆరు జిల్లాలకు) సిహెచ్. దళపతి. ముఖ్య సలహాదారు ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నట్లు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్ అన్నారు.







# క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే.

*శాయంపేట, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం గ్రామంలో క్రైస్తవ విశ్వాసులు అందరూ భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ను ఆత్మకూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలతో జరుపుకున్నారు. ఆత్మకూర్ లోని సెయింట్ థెరిస్సా స్కూల్ ఆవరణంలో ఫాదర్ అల్లం ఇన్నా రెడ్డి ఆధ్వర్యంలో పరిశుద్ధ సిలువ మార్గం ప్రార్థనలు జరిగాయి. లోక రక్షకుడైన క్రీస్తు సర్వ మానవపాప విముక్తి కోసం మరణ శిక్ష పొందిన రోజును శుభ శుక్రవారంగా పేర్కొంటూ క్రైస్తవ విశ్వాసులందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కరుణామయుడు సిలువ మోసిన రోజును స్మరించారు. ఈ శుభ శుక్రవారం ప్రత్యేక



ప్రార్థనలతో అన్ని క్రైస్తవ మందిరాలూ కిక్కిరిశాయి. మానవులు చేసిన పాపాలను తన మోస్తూ సిలువపై ప్రాణాలను అర్పించి త్యాగాన్ని చాటిన ఏసును స్తోత్రాలతో కీర్తించారు. సిలువ ధ్యానాన్ని పాటించారు. భక్తితో 40 రోజులపాటు ఉపవాస దీక్షలు ఆచరించిన విశ్వాసులు శుక్రవారం వాటి విరమణ చేశారు. సంప్రదాయం ప్రకారం పేదలకు దానం చేశారు. అనంతరం చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్రీస్తు సిలువ మార్గ దృశ్యాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ వేడుకలో విశ్వాసులు, సంఘపెద్దలు, యువతీ, యువకులు పెంబర్తి వినయ్, సంపత్, మల్లయ్య, రమేష్ బాబు, కోర్నెల్, మహేష్ , మనోజ్, కమల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ఆదరణ ఆర్టీసీ సంస్థకు మూలాధారం

### డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్

*ఏప్రిల్ 18. ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ప్రయాణికుల ఆదరణ మన సంస్థకు మూలాధారం అని ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ అన్నారు. స్థానిక హనుమకొండ బస్టాండ్ లోని ఏటూరునాగారం పాయింట్ వద్ద కట్టసీ డే (మర్యాద దినోత్సవం) సందర్భంగా వరంగల్ 2 డిపో మేనేజర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మర్యాద దినోత్సవ సందర్భంగా రెగ్యులర్గా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే వ్యక్తికి శాలువా కప్పి పూలను, ఆర్టీసీ లోగో ఉన్న కీచైను అందించారు. రెగ్యులర్గా బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పూలను. కీచైన్లను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా డ్రైవర్ కండక్టర్ తో ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించి వారి ఆదరాభిమానాలు పొంది సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, డివి స్వామి, బస్టాండ్ కంట్రోలర్, ప్రయాణికులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# మళ్లీ మొదటికొచ్చిన పాతముగ్ధుంపురం విలీనం కథ

**-అలావచ్చి ఇలా వెళ్లిన రెవిన్యూ శాఖ**
**-ముగ్ధుంపురం నుండి గురిజాలకు మారిన ఎంపిటిసి స్థానం**
**-కొన్ని శాఖలు చెన్నారావుపేట, మరికొన్ని శాఖలు నర్సంపేట**
**-సుమారు తొమ్మిదేండ్లుగా కొనసాగుతున్న హైడ్రామా**
**-ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు**
**-సమన్వయ లోపంతో కొనసాగుతున్న అనిశ్చితి**







_చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త_

ఎంకి చావు సుబ్బికి వచ్చిన చందంలాగా నాడు హడావుడిగా చేసిన తీర్మాణంలో రెవిన్యూ గ్రామంలో ఉన్న పుణ్యాన మండలంలో ఉండి చెన్నారావుపేటను ఆనుకొని ఉన్న పాతముగ్ధుంపురం రెంటికి చెడ్డ రేవడి లాగా అటు నర్సంపేట ఇటు చెన్నారావుపేట మండలాల్లో కొనసాగుతుండగా ఆ గ్రామాల ప్రజానీకం పడరాని పాట్లు పడుతూనే ఉన్నారు. రాజకీయ నేతల స్వార్ధ్యానికి తోడు గ్రామ నాయకుల్లో లోపించిన సమన్వయం మూలంగా పాతముగ్ధుంపురం విలీనం కథ మళ్లి మొదటికి వచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. 1750 జనాభ, 1100 ఓటర్లు, 8 వార్డులతో ఏర్పడిన పాతముగ్ధుంపురం చెన్నారావుపేట గ్రామాన్నే ఆనుకొని ఉంటుంది. నాడు నాయకుల స్వార్ధ్యం మూలంగా 2016లో హడావుడి తీర్మాణాలతో ముగ్ధుంపురం రెవిన్యూ గ్రామంలో ఉన్న పాతముగ్ధుంపురం నర్సంపేట గ్రామంలో కలిసిపోయింది.

**-కొన్నిశాఖలు చెన్నారావుపేటలో మరికొన్ని నర్సంపేటలో....**

కాగా పాతముగ్ధుంపురం గ్రామానికి సంబంధించి పాలన పరంగా కొన్ని శాఖలు చెన్నారావుపేటలో మరికొన్ని నర్సంపేట మండలంలో కొనసాగుతున్నాయి. శాంతిభద్రతలు పోలీసు నిత్యవసర సరుకులు, వైద్యారోగ్యం, అంగన్వాడీ వంటివి చెన్నారావుపేటలో కొనసాగుతున్నాయి. అలాగే పాలనలో కీలకమైనటువంటి రెవిన్యూ, పంచాయతీరాజ్, జాతియ ఉపాధిహామి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మరికొన్ని నర్సంపేటలో కొనసాగుతున్నాయి.

**-అలావచ్చి ఇలా వెళ్లిన రెవిన్యూశాఖ.....**

కాగా గ్రామ విలీనంపై స్థానిక నాయకుల ప్రయత్నాలు నేతల సహకారంతో ప్రధానమైనటువంటి రెవిన్యూ కార్యక్రమాలు చెన్నారావుపేట మండలంలో కలిశాయంటూ గత పది నెలల క్రితం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో స్థానిక నాయకులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంతోషం ముచ్చటగా మూడు నెలలు కూడా ఉండకుండా పోయింది. ప్రస్తుతం రెవిన్యూ శాఖ పూర్తిగా నర్సంపేట మండలానికి వెళ్లిందని గ్రామపంచాయతీ అధికారులు పేర్కొన్నారు.

**-ముగ్ధుంపురం నుండి గురిజాలకు ఎంపిటిసి స్థానం....**

గతంలో పాతముగ్ధుంపురం ఎంపిటిసి స్థానం ముగ్ధుంపురం పరిధిలో ఉండేదన్నారు. ఇటీవలే ముగ్ధుంపురం గ్రామం నర్సంపేట మున్సిపాలిటిలో విలీనం అయింది. దీంతో ఇక్కడి ఎంపిటిసి పరిధిని 8 కిలో మీటర్ల పరిధిలో ఉన్న గురిజాల గ్రామానికి మారుస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో గ్రామస్తుల నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్లయింది. చెన్నారావుపేటలో కలుస్తదని కళలు కన్న వారికి గురిజాల ఎంపిటిసి స్థానం తెరపైకి రావడంతో మళ్లగుళ్లాలు పడుతున్నారు.

**-ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు....**

కాగా చిన్న గ్రామం రెండు మండలాల్లో కార్యక్రమాలు కొనసాగడం ఇంకా ఎన్ని రోజులో అని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటు అటు వెళ్లాంటే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చెంతనే ఉన్న చెన్నారావుపేటను వెళ్లి నర్సంపేటను వెళ్లడం సరికాదంటున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు నేతలు సైతం స్పష్టమైన హామీలు ఇవ్వడం లేదంటున్నారు. గ్రామం విడిపోయిన సుమారు 9ఏండ్ల నుండి తమకు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు.

**-కొరవడిన సమన్వయం....**

కాగా గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు, వివిధ పార్టీల నాయకుల మధ్య సమన్వయం లేకపోవడతోనే సమస్య ఇలానే కొనసాగుతుందని పలువురు పేర్కొంటున్నారు. పలు చోట్ల నూతన మండలాల కోసం ఏకంగా నెలలు, సంవత్సరాల కొద్ది దీక్షలు చేసి సాధించుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. అలాంటిది. విలీన సమస్య పరిష్కారంపై సరిగ్గా దృష్టిపెట్టడం లేదంటున్నారు. ఏదేమైన భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా గ్రామస్తులంతా ఏకమై సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

---

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

_ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :_



తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతీ మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు.బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, పైకప్పు స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.2లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ.5లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో మొదటి విడతలో భాగంగా మొత్తం 716మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఇందులో 354మంది ఇళ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయగా 97మంది లబ్ధిదారులకు బేస్మెంట్ స్థాయి వరకు ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు.ఇందులో భాగంగా తొలి విడతగా బేస్మెంట్ దశ నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని, జనగామ జిల్లాకి సంబంధించి బెస్మెంట్ పూర్తయిన నిర్మాణాలకు ఇప్పటివరకు మొత్తం 43 మంది లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున గురువారం వారి అకౌంట్లలోకి ప్రభుత్వం నగదు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా వెల్లడించారు. మిగతా లబ్ధిదారులకు కూడా రేపటి లోగా జమ అవుతాయన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ నెల 22 నుంచి 30వ తేదీ లోపు మండలస్థాయి అధికారులు పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి, మే2వ తేదీన గ్రామ పంచాయతీ/ వార్డు కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శిస్తామని, మే 5వ తేదీన అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ఇస్తామని కలెక్టర్ తెలిపారు.

---

## అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

_దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త_



రబి సీజన్‌లో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తు రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్నా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికంగా అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన సరుకుకు మద్దతు ధర ఉంటుందన్నారు. విక్రయ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. సరుకులు విక్రయించిన వెంటనే అకౌంట్‌లో డబ్బులు పడేవిధంగా చేయాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2320, బిగ్రేడింగ్‌కు 2300 మద్దతు ధర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, సొసైటి చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా సహాయ సహకార అధికారి నీరజ, నోడల్ అధికారి విజయభాస్కర్, ఈసీవో కిష్టయ్య, సివిల్‌సప్లే డీఎం సంధ్యారాణి, ఏడిఏ దామోదర్‌రెడ్డి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఏవో మాధవి, ఏఈవో వైజయంతి, వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, డైరెక్టర్ బోనగిని రాణిగణేష్, సీఈవో బిక్షపతి, సిబ్బంది వెంకటేశ్వర్లు, రాజు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు, డైరెక్టర్లు దంజ్యానాయక్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

